VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. 203

# విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు — దిన పత్రిక 15 పైసలు

| | ఏజంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| నెలకు | రు 4-62 | రు 5-00 |
| 3 నెలలకు | 13-86 | 15-00 |
| 6 నెలలకు | 27-72 | 30-00 |
| సంవత్సరమునకు | 55-44 | 60-00 |

ఆదివారం సంచిక 18 పైసలు

సంపుటి 23 సంచిక 172 | విజయవాడ 18-9-73 మంగళవారం | 4 పేజీలు 15 పైసలు

704233

## స్వరణ్ సింగ్ న్యూయార్క్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 28 వ సమావేశంలో పాల్గొనడానికి విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ రేపు న్యూయార్క్ బయలుదేరివెళతారు. ఆయన న్యూయార్క్‌లో 20రోజులుంటారు. అక్టోబరు 7, 8 తేదీల్లో తిరిగి రావచ్చును. విదేశ వ్యవహారాల శాఖ జాయింటు సెక్రటరీ శ్రీ ఎన్. కృష్ణన్‌కూడా శ్రీ స్వరణ్ సింగ్‌తోపాటు న్యూయార్క్ వెళుతున్నారు.

## ప్రభుత్వ ఫైళ్ళ నుండి బియ్యం మిల్లుల రికార్డుల గల్లంతు

(ఎ. పి. ఏ) న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

బియ్యం బోను వ్యాపారం స్వాధీనానికి వ్యతిరేకంగా క్రొత్త వాదనలు చేసేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తీవ్రంగా కృషి చేస్తుంది. దేశంలోగల బియ్యం మిల్లులకు సంబంధించిన సమాచారం తగినంతగా తమవద్ద లేదని యీ మంత్రిత్వశాఖ యిటీవల ప్రచారంలో పెట్టింది.

ప్రభుత్వ ఫైళ్ళనుండి లైసెన్సులు జారీచేయబడిన బియ్యం మిల్లుల రికార్డులు గల్లంతయినట్లు తెలుస్తున్నది. లైసెన్సులుగల బియ్యం మిల్లులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు వ్యవసాయ మంత్రిత్వశాఖ అటువంటి చొరవ తీసుకొనలేదు. బియ్యం బోను వ్యాపారం స్వాధీనం చేసుకోవాలంటే యీ వివరాలు సేకరించవలసి వుంది.

తమ తమ ప్రాంతాలలోగల బియ్యం మిల్లులకు సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యివ్వటంలేదని అధికార వర్గాలు ఒక వాదన చేస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం పని చేస్తున్న బియ్యం మిల్లుల వివరాలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ తెలుసుకొనలేకపోవటం గమనార్హం.

బియ్యం మిల్లుల ద్వారా ఎక్కువ బియ్యాన్ని సేకరించవచ్చుననే వాస్తవానికి విన్నంగా, బియ్యం మిల్లులే బియ్యం బోను వ్యాపారం స్వాధీనానికి పెద్ద అడ్డంకిని వున్నాయని వ్యవసాయ మంత్రిత్వశాఖ భావిస్తుంది. బియ్యం మిల్లులకు సంబంధించిన సమాచారం లేనందువల్ల యీ అడ్డంకిని అధిగమించటం సాధ్యపడదని కూడా మంత్రిత్వశాఖ అభిప్రాయపడింది.

గోదుమలాగా కాకుండా దేశమంతటా బియ్యం ఉత్పత్తి జరుగుతున్నందువల్ల ప్రభుత్వ వ్యాపార ఏజన్సీలకు ఈ వ్యాపారాన్ని నిర్వహించటం సాధ్యపడదనే సాకుతో యిటీవల వరకు బియ్యం బోను వ్యాపారం స్వాధీనాన్ని వ్యవసాయ మంత్రిత్వ శాఖ వ్యతిరేకించింది. ప్రైవేట్ చిల్లర వ్యాపారుల అధీనంలోగల చాక డిపోలు సక్రమంగా పనిచేయక పోవటం, నిధుల కొరత పేరుతో కూడా బియ్యం బోను వ్యాపార స్వాధీనాన్ని వ్యవసాయ మంత్రిత్వ శాఖ వ్యతిరేకించింది.

## వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతావశ్యకత

### కలకత్తా బహిరంగసభలో శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రసంగం

కలకత్తా, సెప్టెంబరు 18

మనదేశం అభివృద్ధి నిరోధకుల పెత్తనం క్రిందికి పోకుండా కాపాడేందుకై అన్ని వామపక్ష శక్తుల, కాంగ్రెసు లోపల, బయటవున్న ప్రజాతంత్ర శక్తుల మధ్య ఐక్యత నిర్మించవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

కలకత్తాలోని షహీద్‌మినార్ మైదాన్‌లో యీ నెల 16 వ తేదీన బియ్యం, ముతక ధాన్యాల బోను వాణిజ్యాన్ని ఈ జిల్లా సీజన్ మండే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అత్యవసర సరకుల ధరలు తగ్గించవలసిందిగాను డిమాండు చేసేందుకై సై సభ జరిగింది. పార్లమెంటు కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా సభకు అధ్యక్షత వహించారు.

విపరీతమైన వర్షం కురుస్తున్నప్పటికీ లక్షలాది కార్మికులు కలకత్తా, హుగ్లీ పారిశ్రామిక ప్రాంతాల నుండీ, చుట్టుపట్ల గ్రామీణ ప్రాంతాలనుండే కాక మిడ్నాపూర్, 24 పరగణాల జిల్లా, హౌడియా, బీర్‌భూమ్, హుగ్లీ జిల్లాల నుండి కూడా వేలాదిగా పేద ప్రజలు వచ్చి సభలో పాల్గొన్నారు.

సభకుముందు మధ్యాహ్నంనుండినగరంలోని పలు ప్రాంతాలనుండి అరుణ పతాకాలు ధరించి, దిక్కులు పిక్కటిల్లే నినాదాలు యిస్తూ ఊరేగింపు జరుపుతుంటూ సభాస్థలికి వేలాదిగా ప్రజలు అరుదెంచారు. ఎట్టకేలకు మూల చూసిన ఎర్రజెండాలతో అరుణారుణమైపోయింది సభ జరుగుతున్నంతసేపు వర్షం కుండపోతగా కురుస్తున్నా, షహీద్ మైదానం అంతా గొడుగులు వేసుకుని ప్రజలు నాయకుల ప్రసంగాలనువినవర వరకు అలా వింటూనే వున్నారు.

రాజేశ్వరరావు తన ప్రసంగాన్ని యిలా కొనసాగించారు

దేశంలో అభివృద్ధి నిరోధకులు, స్వార్థపర శక్తులు కుట్రపన్ని అరాచకం సృష్టించేందుకై ప్రయత్నించారు. దేశాన్ని సామ్రాజ్యవాదుల శిబిరంలోకి తీసుకపోగలమని వారు కలలు కంటున్నారు. ఈ కుట్రను అన్ని వామపక్షాల, ప్రజాతంత్ర శక్తుల ఐక్యత ఒక్కటే ఓడించ గలదు. ఆ ఐక్యతను నిర్మించేందుకే కమ్యూనిస్టుపార్టీ కొరవ తీసుకుని పని చేస్తోంది.

అందుకు ఉదాహరణగా ఇటీవల ఏర్పడిన ఆహార సంక్షోభాన్ని గురించి ప్రస్తావించి, దేశంలో అనావృష్టి, వరదల వల్లనే యీ ఆహార సంక్షోభం ఏర్పడిందని నమ్మించి అమెరికా నుంచి ఆహార ధాన్యాలు తెప్పించాలని కొందరు సలహా యిస్తున్నారు.

### దొంగ నిలవల వెలికితీత ఉద్యమం ప్రాధాన్యత

కాని దేశంలో తగినన్ని ఆహారధాన్యాలు వున్నాయనీ, వాటిని సంఘ వ్యతిరేకశక్తులు, స్వార్థపరశక్తులు దాచి వేశాయనీ కమ్యూనిస్టుపార్టీ చెబుతోంది. ఆ విధంగా దాచివేయబడిన దొంగ నిలవలను వెలికిలాగి, దొంగ నిలవలను, దొంగ వర్తకాన్ని అరికడితే, ప్రస్తుత ఆహార సంక్షోభాన్ని పరిష్కరించవచ్చు. భారత కమ్యూనిస్టుపార్టీ తనకు తానుగా దేశవ్యాపితంగా దొంగ నిలవలను వెలికిలాగే బ్రహ్మాండమైన ఉద్యమాన్ని నిర్వహించింది. ప్రజాతంత్ర యువ యంత్రాంగం ద్వారా, ఆహార ధాన్యా

(మిగతా 2 వ పేజీలో)

## చైనా - ఫ్రాన్స్‌ల సంయుక్త ప్రకటన

పాంపిడో, సెప్టెంబరు 17

చిన్నవి, పెద్దవి అన్ని దేశాలకు సమాన ప్రతిపత్తి వుండాలన్న సూత్రానికి ఉభయ దేశాలు కట్టుబడివున్నాయని "అగ్రదేశాల ఆధిపత్యాన్ని" తాము వ్యతిరేకిస్తున్నామని నేడిక్కడ విడుదలకాబడిన చైనా-ఫ్రాన్స్‌ల సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

ఫ్రాన్స్ అధ్యక్షులు జార్జిపాంపిడో చైనా పర్యటన ముగింపు సందర్భంగా సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

ప్రతి దేశం భౌగోళిక సమగ్రతపట్ల, సార్వభౌమాధికారంపట్ల తమకు విశ్వాసం వున్నదని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సంయుక్త ప్రకటనలో 'అగ్రరాజ్యాలు' అని పేర్కొన్నారేకాని అగ్ర రాజ్యాల పేర్లు మాత్రం ప్రస్తావించలేదు.

అయితే అదే సమయంలో కొన్ని అంతర్జాతీయ రాజకీయ సమస్యలకు సంబంధించి తమ మధ్య అభిప్రాయభేదాలు ఉన్నాయని సంయుక్తప్రకటన పేర్కొన్నది.

### పాంపిడో స్వదేశ పయనం

చైనాలో తమ వారం రోజుల పర్యటన ముగించుకుని ఫ్రాన్స్ అధ్యక్షుడు నేడిక్కడ తుంచిన్‌దేశం బయలుదేరారు.

# అమెరికా సామ్రాజ్యవాదం ప్రేరేపణతో జరిగిన ఫాసిస్టు కుట్ర

## చిలీ ఘటనలపై క్యూబా ప్రధాని కాస్ట్రో వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

అమెరికా సామ్రాజ్యవాదం ప్రేరేపణతో జరిగిన ఫాసిస్టు కుట్రలే చిలీ ఘటనలకు కారణమని క్యూబా ప్రధాని ఫిడల్ కాస్ట్రో నేడు ఢిల్లీ విమానాశ్రయంలో తెలిపారు.

చిలీ శరణార్థులు కొందరికి క్యూబా కూడా ఉంది' అని ఆయన చెప్పారు.

### చంద్రోపరితలంలా ఉన్న హనోయ్

హనోయ్‌లో తన పర్యటనను ప్రస్తావిస్తూ హనోయ్ బాంబుదాడులవల్ల ఏర్పడ్డ గోయితో చంద్రోపరితలంలా ఉందని తెలిపారు. అనేక బోల్లు మారణాయుధాలు మండు పారుతూ యిప్పటికీ పేలుతున్నాయి.

ఒక దేశాన్ని కొద్ది గంటల్లో కకావికలు కావచ్చని అమెరికా సామ్రాజ్యవాదులు అనుకొన్నారు కాని వారాయం పొందారు. వియత్నాం ప్రజలు అతి త్వరలో విముక్తి పొందుతారనే నా ప్రగాఢ విశ్వాసం దక్షిణ వియత్నాం కార్మికవర్గ విప్లవ ప్రభుత్వం దాలా చురుకుగా, ఉత్సాహంగా పని చేస్తున్నది అని ఆయన చెప్పారు.

### కలకత్తాలో

కలకత్తా సెప్టెంబరు 11

చిలీలో విముక్తి ఉద్యమం తాత్కాలికంగా కుంటుపడ్డప్పటికీ, లాటిన్ అమెరికాలో విముక్తి ఉద్యమం సామ్రాజ్యవాదులను ఓడించేవరకూ మునుముందుకే కొనసాగుతుందని క్యూబా ప్రధాని డాక్టర్ ఫైడల్ కాస్ట్రో నేడిక్కడ స్పష్టీకరించారు.

ఆయన హనోయ్ నుంచి స్వదేశం వెళ్లుతూ కలకత్తా విమానాశ్రయంలో కాసేపు ఆగి' సందర్భంగా అక్కడ చేరిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

"అలెండీ నాయకత్వాన ఉన్న చిలీ ప్రజాప్రభుత్వాన్ని సామ్రాజ్యవాదులు కూలదోశారు. అక్కడి ప్రజా విముక్తి ఉద్యమం

### శ్రీమతి గాంధీతో కాస్ట్రో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

క్యూబా ప్రధాని ఫైడల్ కాస్ట్రో ఢిల్లీ విమానాశ్రయంలో దిగగానే ప్రధాని శ్రీమతి గాంధీ, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌లు స్వాగతం చెప్పారు.

కాస్ట్రోవచ్చిన వెంటనే శ్రీమతి గాంధీతో చర్చలు ప్రారంభించారు.

### ఐ. రా. స. సర్వసభ్య సమావేశం నేడే

న్యూయార్క్, సెప్టెంబరు 17

ఐ. రా. స సర్వసభ్య 28 వసమావేశం రేపు ఇక్కడ ప్రారంభం కానున్నది. ఎజెండాలో 100 కు పైగా అంశాలున్నాయని టాస్ తెలిపింది.

సమావేశం మొదటిరోజునతూర్పుజర్మనీ, పశ్చిమ జర్మనీ రెండిటికీ ఐ.రా.స సభ్యత్వం ఇచ్చే విషయం ఎజెండాలో చేరుతుంది.

### స్వరణ్ సింగ్‌తో సిక్కింరాజు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

ఢాకాలో పర్యటనను వచ్చిన సిక్కింరాజు పోన్యాల్ నేడు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌తో చర్చలు జరిపారు. సిక్కింలో ప్రస్తుత పరిస్థితిలో దాగా మార్పువచ్చిందని ప్రజలలో విశ్వాసం ఏర్పడుతున్నదని పోన్యాల్ చెప్పినట్టు తెలుస్తున్నది.

తాత్కాలికంగా మార్గమే కుంటునడింది. చిలీలోని సామాన్య ప్రజానీకం, కార్మికులు, యువకులు, విద్యార్థులు ఫాసిస్టులను ఎదిరించడం కొనసాగించి తీరుతారన్న నమ్మకం మాకుంది. చిలీలో విముక్తి ఉద్యమం పురోగమిస్తుంది. చిలీ ప్రజలందే అంతిమ విజయం అని కాస్ట్రో ఉద్ఘాటించారు.

## విముక్తియోధులచే జాతీయరహదారి-1 స్వాధీనం

నాంఫెన్, సెప్టెంబర్ 17

నాంఫెన్‌కు తూర్పున 13 కిలోమీటర్ల దూరంలోనే జాతీయ రహదారి-1 ని విముక్తియోధులు స్వాధీనం చేసుకున్నారు. నాంఫెన్‌లో బయటి ప్రపంచానికి వున్న రెండు సంబంధాలలో ఒకటి దీనితో తెగిపోయింది.

విముక్తియోధులు రాత్రిపూట 400 మంది సైనికులతోగల అవుట్‌పోస్టును స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత ఆ ప్రాంతంలోని కీలుబొమ్మ సైన్యాలపై దాడి చేశారు.

మెకాంగ్ నదిలో తిరిగే నౌకలపై కాల్పులు జరిపేందుకు యీ నూతన విజయం అవకాశం కల్పిస్తుంది. నాంఫెన్‌కు మిగిలివున్న రెండు సప్లయి మార్గాలలో మెకాంగ్ నది ఒకటి. మరో మార్గం విమానాలద్వారా సరఫరాలు చేయటం.

జాతీయ రహదారి 1 నాంఫెన్-సైగాన్‌లను కలుపుతుంది.

### ఆహారకొరత కృత్రిమమే

#### మంత్రి-ఫకృద్దీన్ ఒప్పుకోలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

ఈ నాడు దేశంలో వున్నది కృత్రిమమైన ఆహార కొరతే కాని వాస్తవంగా ఆహార కొరత లేదని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫకృద్దీన్‌అలీ అహ్మద్ నేడిక్కడ అంగీకరించారు.

రాష్ట్రాల ఆహార మంత్రుల సమావేశాన్ని పురస్కరిస్తూ ఆయన పై విషయం ఒప్పుకున్నారు.

మొత్తం దేశ అవసరాలను, దేశంలో ఉత్పత్తి అయ్యే ఆహార ధాన్యాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రులు సరికొత్త ఎంక్వైరీ విధానాన్ని రూపొందించాలని ఆయన సూచించారు.

ముఖ్యమంత్రులు సరైన పంపిణీ విధానాన్ని రూపొందింపగలిగితే ప్రస్తుత గడ్డు పరిస్థితిని అధిగమించవచ్చునని ఆయన అన్నారు.

గత నాలుగైదేళ్ళుగా ఏటా సగటున 9 కోట్ల 60 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దేశంలో ఉత్పత్తి అవుతున్నాయని, గత రెండేళ్లుగా ఆహార ధాన్యాల ఉత్పత్తి కాస్త పెరిగిందని ఆయన తెలిపారు.

తర్వాత ప్రణాళిక మంత్రి శ్రీ ధార్ ఆ సమావేశంలో ప్రసంగించారు.

## కలకత్తాలో స్వీడన్‌లో వామపక్ష సంఘటనకు మెజారిటీ

స్టాక్‌హోం, సెప్టెంబరు 17

350 స్థానాలున్న స్వీడన్ పార్లమెంటులో సోషల్ డెమోక్రట్ల, కమ్యూనిస్టుల సంఘటనకు 176 స్థానాలు లభించాయి.

గత 41 ఏళ్ళ నుంచి అధికారంలోవున్న సోషల్ డెమోక్రట్లకు 1౦౬ స్థానాలు లభించాయి. కమ్యూనిస్టులకు 20 స్థానాలు లభించాయి.

స్వీడన్‌రాజు మరణం మూలంగా ఎన్నికల పరిణామాలు కాస్తఆలస్యంగా ప్రకటించారు.

నిన్న ప్రకటించవలసిన ఎన్నికల పరిణామాలు నేడు ప్రకటించారు.

## చిలీ సైనికముఠా జనహత్యాకాండ

### — పోలిస్ పత్రికల వెల్లడి

వార్సా, సెప్టెంబర్ 17

సాల్వడార్ అలెండీకివ్యతిరేకంగా సైనిక ముఠా చేసిన తిరుగుబాటు సందర్భంగా చనిపోయినవారి సంఖ్య వేల సంఖ్యలో వుంటుందని పోలెండ్ పత్రికలు నేడు ప్రకటించాయి.

చిలీ పరిణామాలపై "ట్రిబ్యూనాలుడూ స్లోవోపా వెజ్నె" పత్రికలు అనధికార వార్తలను ఉటంకిస్తూ సైనికముఠా అనేక కార్మిక వారంపై దాడులుజరిపి విచక్షణా రహితంగా అక్కడి ప్రజలను కాల్చివేసిందని తెలియచేశాయి.

ఒక్క కార్మికవాడలోనే మహిళలు, పిల్లలతో పాటు మొత్తం 5 వేల మంది ప్రజలు చనిపోయారు.

శాంటియాగో టెక్నికల్ యూనివర్శిటీ ప్రాంతంలో జరిగిన పోరాటంలోనే దాదాపు 900 మంది విద్యార్థులు చనిపోయారు.

శాంటియాగోలో ప్రజలను మూకుమ్మడిగా అరెస్టుచేసి నిర్బంధ శిబిరాలలో వుంచుతున్నట్లు వుకార్లు వున్నాయి. అధికార సమాచార ప్రకారమే వెయ్యిమంది ప్రజలను అరెస్టు చేశారు. వీరిని చిలీనదీతీరానికి 600 కిలోమీటర్ల దూరంలో వుండే రాబిన్‌సన్ క్రూసో ద్వీపానికి పోకలో పంపించారు.

ఎడిటోరియల్ విలేకరులపైనా కూడ నిర్బంధకాండ కొనసాగుతున్నది. వారికి చెందిన అనేక కార్యాలయాలను సోదా చేశారు.

సైనిక ముఠా నాయకుల ఉత్తర్వుల మేరకు రాజధానిలోని క్యూబా విప్లవ నాయకుడు చీగువేరా విగ్రహాన్ని తొలగించడం జరిగిందని వార్తలు తెలియచేస్తున్నాయి.

### అలెండీ సతీమణి మెక్సికో ఆగమనం

మెక్సికోసిటీ, సెప్టెంబరు 17

అలెండీ సతీమణి శ్రీమతి హోర్టెన్‌సియా అలెండీ, మరి కొంతమంది రాజకీయ అశ్రయంతో కలసి నిన్న యిక్కడకు వచ్చారు.

అలెండీ అసుయాయులపై జరుగుతున్న మూకుమ్మడి నిర్బంధ కాండను నివారించవలసిందిగా యిక్కడకు వచ్చిన వెంటనే పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ శ్రీమతి అలెండీ ఐక్యరాజ్యసమితికి విజ్ఞప్తి చేశారు.

తిరుగుబాటుకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపిత నిరసనను తెలియచేయాలని ఆమె కోరారు.

హర్షధ్వానాలు చేస్తున్న 100 మంది మెక్సికో విలేకరుల గోష్ఠిలో శ్రీమతి అలెండీ ఐదు నిమిషాలే మాట్లాడారు.

"న్యాయమైనదని భావించిన దాని కొరకు పోరాడుతూ అలెండీ ప్రాణాలను విడిచారు. ఆయన ప్రాణాలను విడిచే ముందు "కార్మికులు వర్ధిల్లాలి, చిలీ వర్ధిల్లాలి" అనే నినాదాలు చేశారు.

### ఫ్రాన్స్‌లో సార్వత్రిక నిరసన సమ్మె నేడే

పారిస్, సెప్టెంబరు 17

చిలీలో సైనిక ముఠా హింసాకాండకు నిరసనగా సైనిక ముఠాకు, అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా జరుపుతున్న చిలీ కార్మిక ప్రజల పోరాటానికి సంఘీభావంగా ఫ్రెంచి కార్మికవర్గం రేపు సార్వత్రిక నిరసన సమ్మెను జరపబోతున్నది.

ఒక గంటపాటు సార్వత్రిక సమ్మెను జరపాల్సిందిగా ఫ్రెంచ్ కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీలు పిలుపునిచ్చినట్టు పెటికా వార్తా సంస్థ తెలిపింది.

### నూరేళ్ళు మించి బతకాలంటే....

టోకియో, సెప్టెంబరు 18

"నూరేళ్ళకు మించి బతకాలంటే బాగా నిద్రపోండి గ్రామీణ ప్రాంతాల్లో నివసించండి. కాయకష్టం చేయండి మనసును పరిశుభ్రంగా వుంచుకోండి. లావెక్కకండి. ప్రోటీన్లు ఎక్కువగాఉన్న ఆహారం తీసుకోండి."

జపాన్‌కుచెందిన ప్రైవేటు పరిశోధక బృందం ఒకటి 117 మంది శతాధిక వృద్ధులతో ఇంటర్వ్యూ చేసినఅనంతరం పై విధమైన సలహా ఇచ్చింది.

ఆ పరిశోధక బృందం శతాధిక వృద్ధులతో ఇంటర్వ్యూ జరపడమేకాక, వారిమానసిక, శారీరక ఆరోగ్యంగూర్చి, ఆహారం అలవాట్లగూర్చి ఏడు మాసాల పాటు పరిశోధనలు జరిపారు ఈ బృందం ఇంటర్వ్యూ జరిపిన శతాధిక వృద్ధులలో పురుషులతోపాటు స్త్రీలు కూడా ఉన్నారు.

## విజయవాడ-మద్రాసు రైల్వే విద్యుదీకరణ పథకం

# నిర్మాణంలో జాప్యం తప్పని స్థితి

### పని కేటాయింపులో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, సెప్టెంబరు 17

విజయవాడ - మద్రాసు విద్యుద్దీకరణ పథకం నిర్ణీత కార్యక్రమం ఎకారం 1976లో గాకయింకా ఆలస్యంగా పూర్తి గావచ్చని అతి విశ్వసనీయంగా తెలియవచ్చింది.

విద్యుద్దీకరణ పథకాన్ని ముందుగా నిర్ణయించిన విధంగాగాక దశలవారీగా అమలు ఎరవాలని రైల్వేబోర్డు భావిస్తున్నట్లు తెలియవచ్చింది.

నాల్గవ ప్రణాళిక చివరి సంవత్సరమైన 1973-74 లో అదనంగా రు. 200 కోట్లు కేటాయించాలని రైల్వే శాఖ ప్రణాళికా సంఘాన్ని కోరింది. ఒక దశలో ప్రణాళికా సంఘం యిందుకు అంగీకరించింది. అయితే వివిధ ఎకరాలపై కేంద్రం కోత విధించడంతో ప్రణాళికా సంఘం రైల్వే శాఖ విజ్ఞప్తిని తిరస్కరించింది. పైగా ముందుగా కేటాయించిన నిధులలో రు 20 కోట్ల మేరకు కోతపెట్టింది. ఆశించిన నిధులు రాకపోవటం, మంజూరైన నిధులలో కోత రావటంలో రైల్వే శాఖ కొన్ని ఎకరాలను రద్దుచేస్తున్నది. మరికొన్ని పథకాల అమలును మందగింప చేస్తున్నది. ఇలా బలైన పథకాలలో విజయవాడ-మద్రాసు విద్యుద్దీకరణపథకం ఒకటని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

రైళ్ళను బొగ్గుతోకాక డీజిల్ ఆయిల్ విద్యుత్‌తోనడపటం దేశ అభ్యున్నతికి, ఆధునీకరణకు అవసరం. డీజిల్ నూనె కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్న మనదేశం సహజ వనరులతో విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకొని రైల్వేలైన్ల విద్యుద్దీకరణ శ్రేయస్కరమన్నది నిపుణుల అంచనా.

### విదేశీ శక్తుల వత్తిడి?

బొగ్గు నుండి విద్యుత్ వైపుగాక డీజిల్ యింజన్లతో రైళ్ళను నడిపాలని విదేశీ శక్తులు పెద్ద స్థాయిలో వత్తిడి తెస్తున్నట్లు తెలియవచ్చింది. డీజిల్‌పై ఆధారపడితే శాశ్వతంగా యుద్ధ, శాంతి సమయంలో కూడ విదేశాలపై ఆధారపడవలసివస్తుంది.

ప్రస్తుతం నిధుల కొరత పేరుతో కొన్ని ఎకరాలను రైల్వేబోర్డు రద్దుచేస్తున్నప్పుడు, యీ ఎద్యుద్దీకరణ ప్రాజెక్టులను వీలైతే రద్దు చేయాలని లేదా వనిని మందగింప జేయాలని విదేశీ శక్తులు వత్తిడి తెస్తున్నట్లు తెలుస్తున్నది.

విజయవాడ మద్రాసు విద్యుద్దీకరణ పథకమేగాక, బైలాడిల్లా-బాలేరు రైల్వే మార్గ విద్యుద్దీకరణ, టిండివనం (అగ్రాసమీపాన) రిట్లిరైల్వేమార్గ విద్యుద్దీకరణ పథకాలు అమలులో వున్నాయి.

అయితే ఆ రెండు ఎకరాలు ఒక దశను దాటాయి. ప్రస్తుత దశలో నిధులలో కోతపెట్టడం చాల నష్టం కలుగజేస్తుంది. దీనితో రైల్వేబోర్డు కన్ను విజయవాడ-మద్రాసు ఎకరంపై పడింది.

### దశల వారీగా అమలు?

పథకాన్ని ఒకేసారి అమలు జరపవలసి వుండగా విజయవాడ-నిడ్రగుంట; నిడ్రగుంట - గూడూరు, గూడూరు - మద్రాసు లోన్‌లవారీగా అమలు ఎరవాలని రైల్వేబోర్డు భావిస్తున్నట్లు తెలియవచ్చింది.

విజయవాడ-నిడ్రగుంట లోన్ పథకం అమలును ఎంతవ్యయం కాగలదో తెలియజేయవలసిందిగా దక్షిణ, మధ్య రైల్వే

[మిగతా 2 వ పేజీలో]

మధుర సంగీతం! మరపురాని పాటలు!

'పేదల నెత్తురు తాల్చిన రూపం
బలిసిన జలగలు దాచిన పాపం
మానవులను పీడించే జబ్బు
దేవతలను ఆడించే డబ్బు
తెలుపో నలుపో జాన్‌దేవ్
ఆతేడా లిక్కడ లేనేలేవ్.....'

కృష్ణ సమర్పించు

దేవుడు చేసిన మనుషులు

కథ నిర్మాత జీవనుమంతరావు
దర్శకత్వం నిరామచంద్రరావు
సంగీతం జి.ఆదిశేషగిరిరావు

పాటలు: శ్రీశ్రీ, సినారె, మహీధర, జలంబాబుమేష్, నాయుడు, భైరవభట్ల, బాలయ్యశాస్త్రి, బాలయ్యపంతులు, ఆత్రేయ, తారకరామ, నీలకంఠరావు, శ్రీరామశాస్త్రి, కోదండపాణి, కోటగిరి, కోటేశ్వరరావు

ARTISTS ASSOCIATION

విశాలాంధ్ర

1973 సెప్టెంబరు 18 మంగళవారం

# మాటలు - చేతలు

ఆహార ధాన్యాల సేకరణలో అడ్డంకులు కల్పించేవారిని, దొంగ నిల్వదార్లను, బ్లాక్ మార్కెటీర్లను కఠినంగా శిక్షించాలనీ, సాంఘిక బహిష్కరణకు గురి చేయాలనీ రాష్ట్రపతి, ప్రధాని మొదలు బస్తీ స్థాయి ఛోటా నాయకుల వరకు అవకాశం దొరికినపుడల్లా ఉపన్యాసాలు చేస్తూనే వున్నారు పైసంఘ వ్యతిరేక శక్తులపట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని, అవసరమైతే దేశరక్షణ నిబంధనలు, ఆంతరంగిక భద్రతాచట్టం వినియోగించాలనీ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చినట్లు కేంద్ర మంత్రులు వార్తల మెంటులో ప్రకటనలు చేస్తూనే వున్నారు దొంగ నిల్వలను, దొంగ రవాణాను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలేవో ఉత్తర్వులు తామరతంపరగా జారీ చేస్తూనే వున్నాయి కాగా ఆచరణలో అవి అమలు జరుగుతున్న తీరు తెన్నులేమిటి?

నూన రాష్ట్రంలో పెద్ద ఉత్పత్తిదార్లపై లెవీ విధించడం ద్వారా ధాన్యసేకరణ జరిపే విధానాన్ని ప్రభుత్వం ఎలాగూ చేబట్టనేలేదు పైగా ప్రస్తుతం కోస్తా జిల్లాలలో మిల్లర్లు ద్వారా సేకరిస్తున్న ధాన్యం లెవీ శాతం సగానికి సగం తగ్గిస్తూ గవర్నర్ సలహాదార్ల ప్రభుత్వం యిటీవలే ప్రకటించింది ఈ నిర్ణయం చేయడానికి విధాన పరమైన పరిపాలనా సంబంధమైన కారణాలేమిటో వారికే తెలియాలి ఆ యివ్వవలసిన లెవీ యివ్వడానికి కూడా నిరాకరించి కొన్నిచోట్ల జిల్లా అధికార్లనెదిరించిన మిల్లర్లు చివరకు ఎన్నో కారణాలవల్ల దిగివచ్చిన కొద్ది రోజుల్లోనే లెవీ తగ్గిస్తూ ప్రకటన రావడం గమనార్హం

అలాగే ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన దొంగనిల్వల వెలికితీత ఉద్యమ సందర్భంగా కమ్యూనిస్టుపార్టీ, యితర వామపక్షాల కార్యకర్తలపై దోపిడీ, దొమ్మీ, లూటీ మొదలైన నేరాలు ఆరోపించి నిర్బంధకాండకు గురిచేసిన ప్రభుత్వం దొంగ నిల్వదార్లపట్ల చూపుతున్న నిగ్రహం, సంయమనంకూడా అంతే గమనార్హం. కొన్నిచోట్ల దొంగనిల్వదార్లకు, బ్లాక్ మార్కెటీర్లకు పోలీసు రక్షణ కలిగించిన విషయంకూడా తెలిసిందే

అసలు మన రాష్ట్రంలో అంతరంగిక భద్రతా చట్టం క్రింద దొంగ నిల్వదార్లు బ్లాక్ మార్కెటీర్లపై చర్యలు తీసుకొన్న ఘటనలే చాలా తక్కువ కృష్ణాజిల్లాలో ఒకరిని, రేమనింగ్ అమలులోవున్న రాజధానిలో ఇద్దరిని, విశాఖలో ఒకరిని ఈ చట్టం క్రింద నిర్బంధించారు అందులో రాజధానికి చెందిన వారిని విడుదల చేస్తూ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలకి పౌర సరఫరాశాఖ నిర్వహిస్తున్న ఘుగ్గురు సీనియర్ అధికారులు నిరసన తెలిపినట్లు వెల్లడైంది. ఇది చాలా తీవ్రమైన విషయం. ప్రభుత్వ ప్రకటిత విధానాల నమలు జరపడంలో అక్కడక్కడ అధికార్లు తీసుకొంటున్న కొన్ని పరిమిత చర్యలకైనా ఉన్నత స్థాయిలో ప్రభుత్వ ప్రోత్సాహం, సహకారం లభించకపోగా సహాయ నిరాకరణమే ఎదురవుతున్నది ఇది పరిపాలనా యంత్రాంగంలో సమర్థత, నిబ్బరం లుప్తమయేందుకు దారి తీయదా?

పై ఇద్దరు బ్లాక్ మార్కెటీర్లను నిర్బంధిస్తూ జారీ చేసిన ఉత్తర్వు లోపభూయిష్టమైనదని న్యాయశాఖ కార్యదర్శి అభిప్రాయ పడినందున వారిని విడుదల చేయవలసి వచ్చిందని, ఈ పరిస్థితిని సరిగా అర్థం చేసుకోనందున సీనియర్ అధికార్లు నిరసన తెలిపినమాట వాస్తవమేనని, అలా వారు నిరసన వ్యక్తం చేయడం నిబంధనలకు వ్యతిరేకమని, అయితే పరిస్థితి తెలుసుకొన్నమీదట వారు తమ నిరసన లేఖలను ఉపసంహరించుకొనడంతో ఇక ఈ కథ సుఖాంతమైనట్లేనని శ్రీ శరీన్ వివరించారు అయితే ఈ సందర్భంగా కొన్ని ప్రశ్నలు ఉత్పన్నమవడం సహజం. డిటెన్షన్ ఆర్డర్ లోపభూయిష్ఠంగా వుంటే బ్లాక్ మార్కెటీర్లపై చర్య తీసుకొనేందుకున్న యితర చట్టాలు, మార్గాలేమైనాయి? కనీసం వారి కివ్వబడిన రేషన్ పాపులై సెన్సులు అయినా రద్దు చేశారా అన్న దానికికూడా నిర్దిష్టంగా సమాధానం రాలేదు దానికి యేం యిబ్బంది అడ్డొచ్చింది?

ఇది ఏదో ఒక రిద్దరు అధికార్లకూ, సచివాలయ అంతఃపుర రాజకీయాలకు సంబంధించిన సమస్య కానేకాదు. అత్యున్నత ప్రభుత్వ స్థాయిలో మాటలకు, చేతలకున్న అంతరం, దాని వల్ల దైనందిన పరిపాలనా నిర్వహణపై అన్ని స్థాయిల్లో కలిగే దుష్ఫలితాలను దృష్టిలో వుంచుకొన్నపుడు తేలికగా కొట్టిపారవేయదగిన "టీ కప్పులో తుఫాన్" అనలేకాదు

## రాజేశ్వరరావు

(1 వ పేజీ తరువాయి)

లను వెలికిలాగి, పక్షపాతంగా వంకర చెడ్డదం ఒక్కటే ప్రస్తుత ఆహార సంక్షోభానికి పరిష్కారమార్గమని పై ఉద్యమం రుజువుచేసింది అయినప్పటికీ అటువంటి చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం వెనకాడి మొండిచేయి చూపించడం తీవ్రంగా విమర్శించాడు

కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన దొంగ నిలవలను వెలికితీసే ఉద్యమం పరిధంగా విద్యార్థులలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులమధ్య ఐక్యత నిర్మించేందుకు సహాయపడింది

ఈ ఉద్యమంలో కాంగ్రెస్ మైనక, మార్క్సిస్టుపార్టీ మైనకవున్న పేద ప్రజలు కూడా పెద్దయెత్తున పాల్గొన్నారు

రాష్ట్రపతి ఎన్నికల సమయంలో, దేశం ఆర్థికవ్యవస్థ ఎలోపిలిన పెత్తనం క్రింకి పోకుండా, ఎన్నికల ప్రజాపరిశత్తు సహకరించిన వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత ఒక్కటే రక్షించగలిగింది ఇదహరించాడు

ప్రస్తుతం జరుగుతున్న ఎ ఐ సి సి సభలో మితవాద అభివృద్ధిరోధకులకు వ్యతిరేకంగా పోరాటపరిధిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ యిచ్చిన పిలుపును పరస్కరించారు అభివృద్ధినిరోధకశక్తులు కాంగ్రెసులో కూడా వున్నాయి అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా పోరాడి జనతా దళపుకుంటే, కాంగ్రెసులోఎలవున్న వారికి, సక్రతంత్ర, జనసంఘ్, నిరంకేలులకు వ్యతిరేకంగా కాంగ్రెసు పోరాడవలసివుంది

### మార్క్సిస్టుపార్టీకి విజ్ఞప్తి

మార్క్సిస్టుపార్టీ సూత్ర రహితమైన తన కాంగ్రెసు వ్యతిరేకతను వ్యక్తీ చెయ్యవలసిందిగా రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు

వామపక్ష ప్రజాతంత్ర శక్తులు అటువంటి పైకరిని చేబడితే, కాంగ్రెసువైఖరాల వుంటూ, అభివృద్ధి నిరోధకులను, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకుసిద్ధంగా వున్న పేదవర్గాలకు చెందిన విస్తృత ప్రజానీకాన్ని వామపక్ష వ్యతిరేకులుగా చేసుకో వలసి వస్తుంది తద్వారా వామపక్ష, ప్రజాతంత్ర ఐక్యత బలహీన పడుతుంది మిత్ర పార్టీతో కలవాలని మార్క్సిస్టుపార్టీ యిటీవల చేసిన నిర్ణయాన్ని ఆయన అభినందించారు

ప్రజలకు కాంగ్రెసు ఎన్నో వాగ్దానాలు చేసింది. కాని కొన్నింటిని మాత్రమే అమలు జరిపింది ప్రజలకు కాను వాగ్దానంచేసిన కార్యక్రమాన్ని అమలు జరపడంలో విఫలమైనందున, పెద్ద పార్టీ ఏదిరంగా చిన్న పార్టీ అయిందో తెలియజేసే దారిత్రక మలుపు యిది

### శ్రీ గోపాల్ బెనర్జీ ప్రసంగం

కొన్ని ఇతర రాష్ట్రాలతోపాటు కర్నాటక బెంగాల్‌లో రాజకీయ సంక్షోభం లేకపోయి నప్పటికి, ప్రగతిశీల ప్రజాతంత్ర సంఘటన కార్యక్రమాన్ని అమలు జరపడంలో విఫలమైనందువల్ల, మన రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి ఎడు క్కొంటూందని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీగోపాల్ బెనర్జీ ప్రసంగిస్తూ చెప్పారు

కాంగ్రెసు ప్రభుత్వ అవినీతికారణాన్నిటిని గుర్తుగా తీసుకోవాలని వారించి ఏకపక్ష ప్రజాతంత్రాన్ని స్థాపించిన దుష్ట్యా, ప్రగతిశీల ప్రజాతంత్ర సంఘటనను బలపరిచిన పాత్ర సంగా రూపొందించేందుకై కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శించిన దారక విఫలమైంది

జూలై 17 వ తేదీన జరిగిన బంగ్లాదేశ్ బంధ్ నాటినుండి కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు వ్యతిరేక పైకరిని చేబట్టిందనే అభిప్రాయాన్ని అయన నిరాకరించారు బంద్ ఉద్యమంలో అన్ని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను కలపుకు రావడమే కమ్యూనిస్టుపార్టీ లక్ష్యం భవిష్యత్తు ఉద్యమంలో కూడా కమ్యూనిస్టుపార్టీ యిదే ప్రస్తుతం చేయి మందిని మాత్రమే వియమించే ప్రయత్నం వుంది.

### దక్షిణ రైల్వేకు ఆదనంగా రెండు సబ్ స్టేషన్లు

విజయవాడ-మద్రాసు విద్యుద్దీకరణ పథకంలో మొత్తం ఏడు సబ్‌స్టేషన్లను నిర్మించవలసి వున్నది

తమిళనాడులో 37కిలోమీటర్ల మార్గం వుండటంతో దక్షిణ రైల్వేకు ఒక సబ్ స్టేషన్ మొదట్లో కేటాయించింది.

విద్యుద్దీకరణ కేంద్రాన్ని మద్రాసుకు తరలించకుండా ఆందోళన చేసి పరిజ్ఞాన్ని పాడించిన ఆంధ్రులు ఆ తర్వాత దాన్ని గూర్చి పట్టించుకోలేదు

దక్షిణ రైల్వే గూడూరువరకు వున్నందున గూడూరు - మద్రాసు మార్గం నిర్వహణను పూర్తిగా తమకు కేటాయించాలని దక్షిణ రైల్వే వాదించింది అంటే మూడు సబ్ స్టేషన్ల నిర్వహణను తమకు అప్పగించాలని కోరింది

పథకాన్ని యీ విధంగా విభజించటం వలన వ్యయం పెరుగుతుందని, నిర్వహణలో యిబ్బందులు ఏర్పడగలవని దక్షిణ మధ్య రైల్వే మండలంబోర్డుకు తెలిసింది కారణంఏమైతేనేమి, దక్షిణ రైల్వే కోర్కెను రైల్వే బోర్డు ఆమోదించింది

దీని ఫలితంగా ఆంధ్ర ప్రదేశ్‌కు ఉద్యోగాల కేటాయింపులో తీరని అన్యాయం జరగనున్నది

దక్షిణమధ్యరైల్వే అధికారులు నాగపూర్‌లోజరిగిన రెండుజోన్‌లనిర్వహణా సమావేశంలో దక్షిణ రైల్వేకు దక్షిణవరసమన్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది

గూడూరువరకు విచిత ఉద్యోగాల నియామకంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారికి ఎలాంటి ప్రాధాన్యత ఉంటుందో ఊహించవచ్చు

## కడపజిల్లా హరిజనులపై దౌర్జన్యకాండ: రాష్ట్రపతికి మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, సెప్టెంబరు 17

కడపజిల్లాలో హరిజనులపై అగ్రవర్ణాల వారి దౌర్జన్యాలు, కొన్నిచోట్ల ప్రభుత్వ యంత్రాంగం పాక్షిక పైకరులను అరికట్టడం లక్ష్యంగా తగుచర్యలు గైకొనాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతి శ్రీ గిరికి మెమొరాండం సమర్పించబడింది

ఈ నెల 12 న పాల్లమెంటు సభ్యులు శ్రీ పై ఈశ్వరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కోండ్రు ఎల్బారావు కార్యదర్శి శ్రీ వి వెంకట సరసయ్యలు యిచ్చిన మెమొరాండాన్ని సమర్పించారు

సిద్దేలం తాలూకా సెల్లగుండువారిపల్లెలో హరిజనులపై మే నెలలో అగ్రకులస్థులు జరిపిన దౌర్జన్యకాండను వివరిస్తూ వారాలకొట్టు డీలర్ హరిజనుడు అయిన శ్రీ పాగిరి పోలయ్యపై విస్తృ పాకు అగ్రకులస్థులు దాడి చేయడమే గాక ఆ మర్నాడు చుట్టుప్రక్కల గ్రామాల అగ్రకులస్థులు హరిజనుల యిళ్ళపై దాడి చేసి మహిళలు, శిశువులతో సహా దారుణంగా కొట్టడంతో భీకావహులైన హరిజనులు యిళ్ళు వదిలి పారిపోవడాన్ని గురించి మెమొరాండంలో పేర్కొన్నారు

హరిజనులు తమ యిళ్ళకు స్వంత స్థలాలను సంపాదించుకోవడాన్ని నిషాంతలేక కళ్ళల్లో నిప్పులు పోసుకున్న అగ్రకులస్థులు ఈ దారుణాలకు పాల్పడ్డారని తెలిపారు

ఈ సమస్యపై శ్రీ ఈశ్వరరెడ్డి ప్రశ్నకు జవాబు విచారణ జరిపి అక్రమార్కులకు సిగ్గాడు పాసుకుతాతో పరిశీలించారని అయితే స్థానిక సబ్‌యిన్‌స్పెక్టర్ అక్కడి రౌడీలతో కుమ్మక్కవుతున్నందున బర్కలు అమలు జరపడం సాధ్య పడలేదని, ఏర్పాడు చేశారన్న అగ్రహంతో అగ్రకులస్థులు హరిజనుల యిళ్ళను తగులబెట్టారని ఈ నాటికీ హరిజనులు తమ ఇళ్ళకు వెళ్ళలేని స్థితిలో ఉన్నారని మెమొరాండంలో తెలిపారు.

కడపజిల్లాకా గొండివల్లి గ్రామంలో హరిజనుడికి చెందిన ఒక గేదె ఒకరి పొంలో ప్రవేశించిందన్న సాకుతో మొత్తం అగ్రకులస్థులంతా హరిజనవాడను కమ్మే పటం చేయడమేగాక గేదెను పశువంగా మంటల్లో తగలబెట్టారు. అక్కడి హరిజనవాడకు ఇందిరానగర్ అని పేరుపెట్టుకున్నారు అక్కడి హరిజనవాడలో మొత్తం 40ఇళ్ళను పామ్మాస్తోసహా దగ్ధంచేశారు ఇళ్ళచుట్టూ ఉన్నకాపిరాస్తు పాసుబుకాతో ఉన్నప్పటికి స్థానిక అధికార్లు అగ్రకులస్థులతో కుమ్మక్కయ్యారు.

అక్కడ కాళ్ళాచింతగ్రా రెండు కిరాణా దేవుడాబ్రాంలగాని అరకలు, మరికి మ్యాగజీను అది అగ్రకుల ఇవ్వగలుగుపడుతుంది. శే ను మ రిజిస్టరు చేశారుగాని ఇంకా పైకరిని కొనసాగిస్తుందని అయన నొక్కి చెప్పారు

రాష్ట్ర శాసన సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ విశ్వనాథముఖర్జీ ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు బానిసలు శక్తుకట్టినట్లు వర్తించారు అక్కడి పేద రైతులు, పాలురైతులు, వ్యవసాయ కార్మికులు ప్రయోజనాల రక్షణకు ప్రత్యేకమైన ఉద్యమాన్ని నిర్మించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సభా ప్రారంభంలో చిరి అర్థకులు అలెండీ, సుప్రసిద్ధ ఉర్దూ కవి సజ్జాద్ జహీర్ మృతికి సంతాపంతెలుపుతూ తీర్మానించారు.

## కాట్రగడ్డ రామసీతమ్మ సంస్మరణ సభ

విజయవాడ, సెప్టెంబరు 18

పాడించిన రాజకీయ స్వాతంత్ర్యంకోసే సంపత్తి చెందక ప్రజలందరికి సాంఘిక, ఆర్థిక సమానత్వాలు సాధనకై పోరాటం కొనసాగించాలని నేడిక్కడ ఎలుపుడు స్వాతంత్ర్య సమరయోధులు ఉద్బోధించారు మచిలీపట్నం గార్డెన్స్ ఆవరణలో శ్రీమతి కాట్రగడ్డ రామసీతమ్మ సంస్మరణార్థం నూతన ఎక్కిలో ఏర్పాటైన సమావేశం విస్మృత స్వాతంత్ర్య యోధులందరికీ ఉమ్మడి వేదికగా భావించింది

ప్రసంగించిన వక్తలందరూ జాతీయోద్యమంలో తమ స్మృతులను, అనుభవాలను శేషమాత్రంగా స్మరిస్తూ కాట్రగడ్డ కుటుంబం వారి దేశభక్తి, ప్రజాసేవాతత్పరతను ఐక్యంగా అని నష్టంతో నరుస్తున్నది దాన్ని రక్షించేది అభూముల్ని తిరిగి సొంత దారైన హరిజనులకు పంచాలని శ్రీ ఈశ్వరరెడ్డి విజ్ఞప్తిపై జిల్లా కలెక్టరు సిపారుసు చేశారు. అయితే దురదృష్టవశాత్తు రాష్ట్ర ప్రభుత్వం యీ ప్రతిపాదనను తిరస్కరించిన్నది వెంటనే యీ భూముల్ని హరిజనులకు తిరిగి అప్పగించాలని మెమొరాండంలో డిమాండ్ చేశారు

## బాలభాస్కరరావు యువజన గ్రంథాలయం

విజయవాడ, సెప్టెంబరు 18

విజయవాడలోని 30 వ వార్డు యువజన సత్యంలంకా కలసి చుట్టుగుంట (కలపాలనగర్)లో అమరజీవి శ్రీ మారిశెట్టి బాలభాస్కరరావుపేరుతో యువజన గ్రంథాలయాన్ని నేడు ప్రారంభించుకున్నారు.

ముందుగా పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఆంజనేయులంతుకు అరుణ పతాకాన్ని, పట్టణ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ వెంకటనారాయణ యువజన సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించారు విశాలాంధ్ర సంపాదకులు శ్రీ తుర్పుగుంట నాగేశ్వరరావు గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు

## ఉపాధ్యాయులకు శ్రీ ఆదివారాయణ విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 18

డిటెన్షన్ రద్దు వల్లనే ఏర్పడిన ప్రమాదాలు తొలగించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ పి. ఆదివారాయణ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

జిల్లా హెడ్‌మాస్టర్ల శిక్షణ రెండవ రోజు కార్యక్రమం సందర్భంగా పదవ తరగతి పరీక్షలోపంది పరిజ్ఞాన సాధించిన పాఠశాలలకు అయన అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ మంచి పరిజ్ఞాన సాధించిన పాఠశాలలను అధికార స్థాయిలో మొట్టమొదటిసారిగా గుర్తించడం పట్ల హర్షం ప్రకటించారు

ఎక్కువశాతం సాధించే పాఠశాలల్లో విద్యా స్థాయి తక్కువగా వుంటుందని, ఎక్కువ స్థాయి గల పాఠశాలలకు తక్కువ శాతం లభిస్తున్నదని, గతకొద్దీ, ఇన్ స్పెక్టర్లు యీ సమస్యను సమగ్రంగా పరిశీలించి ఉపాధ్యాయ లోకానికి సాయపడాలన్నారు

క్లాసు రూములలో ఉపాధ్యాయులు చిత్రీకరణపై ప్రస్తుత కార్యక్రమ విజయం ఆధారపడి వున్నదన్నారు

మచిలీపట్నంకు చెందిన జాతీయ అవార్డు గ్రహీత శ్రీ వి విశ్వేశ్వరరావును యీ సందర్భంగా గుణరాశి పాఠశాల వారు సన్మానించారు

వందమంది పైగా విద్యార్థులను పదవ తరగతి పరీక్షలకు పంపి జిల్లాలో ప్రథమ స్థానం ఆక్రమించిన నివస్ ఉపరయ్య పాఠశాల రోలింగ్ షీల్డును పాడించింది. పెనమలూరు, ఈయ్యగల్లు, పునాదిపాడు, జాడంకి పాఠశాలలుతరువాత స్థానాలు పొందాయి.

వందమందిలోపు విద్యార్థులను పదవ తరగతి పరీక్షకు పంపి జిల్లాలో ప్రథమ స్థానంపొందిన విజయవాడ గుజరాతిపాఠశాల, రాచపల్లి గూడెం పరిషత్ పాఠశాలకు రోలింగ్ షీల్డును పంచుకున్నాయి గొల్లనపల్లి, నందిగామ,రామవరప్పాడు, చందర్లపాడు పాఠశాలలు స్థిరతా స్థానాలను పొందాయి

నూరు శాతం పరిజ్ఞాన్ని పాడించిన పాఠశాలలకు ఎలయవాడ లయన్సు క్లబ్ పేమెంటోలను అందజేసింది (వి వి)

## 525 క్వింటాళ్ళ ధాన్యం పట్టివేత

### మంత్రిపాలెంలో

గుంటూరు, సెప్టెంబరు 18

గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారులు నేడు మంత్రిపాలెంలోని గోదాంలపై దాడి జేసి నేరక్షణ నిబంధనల క్రింద 525 క్వింటాళ్ళ పరిధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు

కృష్ణాజిల్లామంచి అక్రమంగా రవాణా చేయబడుతున్న 75 క్వింటాళ్ళ పరిధాన్యాన్ని పెనుమాడివద్ద పోలీసు పట్టివేశారు

ఇంఫాల్, సెప్టెంబరు 18

కర్ఫ్యూ అమలులో వున్న ఇంఫాల్ పట్టణంలో నేటి సాయంత్రం ఘర్షణల్ల ప్రేలిన కారణంగా 19 మంది మరణించారు పెరజీంచిన వారిలో అయిదుగురు మహిళలు వున్నారు మూడు ఇళ్ళు కూడా తగులబడి పోయాయి

## ప్రకటిత విధానాలనుండి వెనక్కు మళ్లలేదు

### ఇబ్బందులు వస్తే సర్దుకుపోవాలని ప్రధాని

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ఆహార ధాన్యాల బోకు వ్యాపారం స్వాధీనానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నదనీ అయితే ప్రత్యేకమైన యిబ్బందులేమైనా వస్తే సర్దుకు పోవాలనీ ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ అన్నారు

గోదుమ బోకు వ్యాపారం స్వాధీనంపై విమర్శలను ఆమె ప్రస్తావించారు 1969 బొంబాయి అర్థిక విధాన తీర్మానంనుండి వెనక్కు మళ్ళేదిలేదన్నారు

ఏ ఐ సీ సీ ముగింపు సమావేశంలో అర్థిక తీర్మానంపై ప్రసంగిస్తూ మొత్తం మీద చూస్తే గోదుమ బోకు వ్యాపారం స్వాధీనం విజయవంతం' అయిందన్నారు

'పరిస్థితిని అసరాగా తీసుకుని లోటు సృష్టించగలమని వ్యాపారులు అనుకుంటే వారిపై తర్వ తీసుకోవడానికి మనం సిద్ధంగా వుండాలి ఈ విషయంలో దయగాని, తటపటాయింపు గాని చూపకూడదు' అన్నారు

బియ్యం బోకువ్యాపారం స్వాధీనంపై నిర్ణయాన్ని అర్థిక తీర్మానం రాష్ట్రాలకు వదిలివేసిన విషయం పాఠకులకు విదితమే.

సామాజికార్థిక సంస్కరణల అమలులో పార్టీ ప్రజలతో పాల్గొనవలసిన అవసరం గురించి వివరిస్తూ చైనాలో విప్లవానంతరం ఈగల నిర్మూలనకు శేవ అంత్రిమి సంహారకాలే కాక వంటిల్లలను కూడా వినియోగించారన్నారు అదనపు బర్సులు తగ్గించుకోవడానికి ప్రజల దృక్పథం లోనే మార్పు రావాలన్నారు

ఈ ఏడాది భారతలోని కొన్ని ప్రదేశాలు వంటకా దాహాన్ని అన్ని దేశాలలోనూ అర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం ఉన్నాయని అపెచెప్పుకున్నారు. ఈ ఏడాదిలో విదేశీ పాయం తగ్గించుకున్నారు

"మొత్తం మన పరిశ్రమలతీరు మార్చాలి. అది చేయగలం, చెయ్యాలికూడా" అన్నారు.

భారత దేశంలో తమ అభిప్రాయాలూ, అవసరాలూ చెప్పగల సమర్థతగల వుంది. ఏదైనా కార్యక్రమం విజయవంతం కావాలంటే యీ వర్గం ఆలోచన ధోరణిని, ప్రవర్తనలనూ మార్చడం ద్వారా మార్చాలి అన్నారు

"కార్మికులు తమ యిబ్బందులు అధిగమించేందుకు కొన్ని సార్లు వారికి వేతనం పెంచడం అనివార్యం. అయితే వేతనాలు పరిధి దాటుకుని పెరిగిపోకుండా అపాలి అన్నారు.ప్యాక్టరీ యజమానులుకూడా కొంత పరుగులపంతీతన్న కార్మికులను సమ్మెలు చేయవద్దని ప్రభుత్వం అడగలేదన్నారు. మొత్తంమీద దేశం బిబ్బందుల్లో ఉంది గనుక కార్మికులు ఆందోళనలకు స్వస్తి చెప్పాలని సలహా యిచ్చారు.

ప్రసంగం కొనసాగిస్తూ పై చెలుకు విషయం రాయి

### చావన్ ప్రసంగం

మన దేశం అర్థిక యిబ్బందుల నుండి బయటపడడం మొదలవుతుందని అర్థిక మంత్రి శ్రీ చావన్ ధీమా వెల్పాడు

అర్థిక తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకుంటూ ఈ ఏడాది మరింత విజ్ఞాపనతో ముందుకు పోదాం' అని అన్నారు

నిర్వహణా యంత్రాంగం యిప్పటినుండి నిర్దమయితే ఈ సంవత్సరం ఆహారధాన్యాల సేకరణ బాగుంటుంది ఇంకా నిల్వలలో వచ్చే ఏడాది మొదలుపెడితే ఆ సంవత్సరం మంచి ఫలితాలొస్తాయన్నారు

గుప్త ధనంపై ప్రభుత్వం తగినన్ని చర్యలు తీసుకోలేకపోయింది అన్నారు అర్థిక వ్యవస్థలో ఆహార సేకరణ పంపిణీ అనేది వచ్చే దశాబ్దానికి పైగానే ప్రధాన సమస్యగా ఉండగలదన్నారు

### అర్థిక తీర్మానం ఆమోదం

అర్థిక తీర్మానంపై చర్చకు శ్రీ జగ్జీవన్‌రామ్ సమాధానం చెప్పిన అనంతరం, తీర్మానాన్ని సభ ఆమోదించింది

## భద్రాచలంలో అక్రమ నిల్వల పట్టివేత

భద్రాచలం, సెప్టెంబరు 17

భద్రాచలం పట్టణంలో ఒక దుకాణదారుని వద్ద అక్రమంగా నిల్వ చేయబడ్డ 14 బస్తాల బియ్యం సివిల్ సప్లయి అధికారి పట్టివేశారు వాటిని ప్రభుత్వ రేటు ప్రకారం స్థానిక యువజన సంఘ కార్యకర్తలు కిలో రు 1.25 చొప్పున అమ్మిం చారు మరో దుకాణదారుడు ప్రభుత్వం నుండి వచ్చిన సంచార కోటాను ప్రజలకు సంపిణీ చేయకుండా అక్రమంగా నిల్వ చేయడం కోసం ప్రయత్నించగా రేటు ప్రకారం 11 బస్తాలు సంచారాను అమ్మివేయడం జరిగింది

ఈ పట్టణంలోని వ్యాపారస్తులు, ఏ జిల్లా అధికారి అయినా వచ్చినవి, లేక వస్తున్నారని తెలిస్తే దుకాణాలు వెంటనే మూసివేసి వారు పారిపోవడం అలవాటుపడ్డారు.

## రైతు మహాపభకు అనేక దేశాల నలుమూల ప్రతినిధివర్గాలు

తిరుపతి, సెప్టెంబరు 18

ఈ నెల 18 వ తేదీ నుండి 5 రోజుల పాటు జరిగే అఖిల భారత రైతు మహాసభలో పాల్గొనేందుకు అనేక విదేశీ ప్రతినిధి వర్గాలు రానున్నాయి

సోవియట్ యూనియన్, సిరియా, పోలాండ్, జకోస్లావేకియా, యుగోస్లావియా, దేశాల ప్రతినిధి వర్గాలు న్యూఢిల్లీ చేరుకున్నాయి. సెప్టెంబరు 16వ తేదీన ఈ ప్రతినిధి వర్గాలు యిక్కడకు వస్తాయి

బంగ్లాదేశ్, వియత్నాం దేశాల ప్రతినిధి వర్గాలుకూడా యీ మహాసభలో పాల్గొంటాయి.

## లారీ ప్రమాదంలో విద్యార్థి మృతి

నెల్లూరు, సెప్టెంబరు 17

నిన్న బ్రంకురోడ్డుమీద జరిగిన లారీ ప్రమాదంలో శ్రీ వి. రవీంద్రనాథ్ (15 సంవత్సరాలు) అనే విద్యార్థి మృతి చెందాడు

మృతి చెందిన శ్రీ రవీంద్రనాథ్ వట్టిన కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ వి. వీరయ్యకు ఏకైక కుమారుడు

బ్రంకురోడ్ మీదుగా మూలాపేటలోని ఇంటికి సైకిల్‌మీద వస్తుండగా లారీ కొనడంవల్ల అక్కడికక్కడే శ్రీ రవీంద్రనాథ్ మృతి చెందారు

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. రామకోటయ్య శ్రీ శరం కుటుంబానికి సానుభూతిని వెల్లడించారు.

## రాష్ట్ర విద్యుత్‌బోర్డులతో ప్రణాళికా సంఘం చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

బదవ పంచవర్ష ప్రణాళికలో లక్ష్యంగా పెట్టుకున్న 3 6 కోట్ల కిలోవాట్ల విద్యుత్ ఉత్పాదనను సాధించేందుకు గానూ తీసుకోవలసిన చర్యలను గురించి ప్రణాళికాసంఘం, రాష్ట్రాల విద్యుత్‌బోర్డులతో చర్చలుజరిపింది.

ప్రస్తుతం దేశంలో 1 92 కోట్ల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది. 1978 79 సంవత్సరం నాటికి 3 6 కోట్ల కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు

## 13 విదేశ సంస్థలతో తెగతెంపులు

### డోర్డాన్ చర్య

అమ్మాన్, సెప్టెంబరు 16

13 విదేశ సంస్థలతో సాంకేతికతను తెగతెంపులు చేసుకుంటూ జోర్డాన్ అర్థిక మంత్రి డాక్టర్ ఉత్తరువు జారీ చేశారు

## "గాంధిపుట్టినదేశం": ఎ. ఐ. సి. సి. వ్యాసరచన పోటీ

విజయవాడ, సెప్టెంబరు 18

ఇయుప్రవద ఆర్ట్ సిక్స్‌ప్రవారి గాంధిపుట్టిన దేశం తెలుగు చిత్రంపై పాంకొట్లు పిలిం పాన్స్ అసోసియేషన్‌వారు రాష్ట్రస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు ఉత్తమ వ్యాసానికి రు 400, ద్వితీయబహుమతి రు 200 బహుమతులిచ్చి బహుమతి రు 200 బహుమతులిచ్చి బహుమతులు

పోటీకి వ్యాసాలు ఎం ఎస్ గోపాలరావు, సెక్రటరీ, పిలింపాన్స్ అసోసియేషన్ వారికొట్లు చిరునామాకు అవి సెప్టెంబరు 21 వ తేదీలోగా పంపాలి 30 వ తేదీ ఆదివారంనాడు పాంకొట్లులో జరిగే బహుమతీప్రదానోత్సవంలో చిత్ర నిర్మాత, నటులు శ్రీ ప్రభాకరరెడ్డి, శ్రీ కృష్ణంరాజు, దర్శకులు శ్రీ లక్ష్మీదీపక్‌లు పాల్గొంటారు. ఆ సమావేశంలో కళాకారులతో ఇష్టాగోష్టి కార్యక్రమం కూడా ఉంటుంది

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16

కాంగ్రెస్ తరపా ప్రజాతంత్ర పోరాటం గురించి ప్రజలకు చెప్పాలన్న ఆదృక్పథం శ్రీ ఎస్ డి శర్మ పిలుపుతో ఎ ఐ సి సి సమావేశం నేడిక్కడ ముగిసింది

పార్టీలో వివిధ స్థాయిలో కార్యకర్

# అమెరికా ఆరోపణకు ఉత్తరవియత్నాం ఖండన

హానోయ్, సెప్టెంబరు 18

తమపై అమెరికా చేస్తున్న నిరాధారమైన ఆరోపణలను ఉత్తరవియత్నాం ఖండించింది

ఉత్తరవియత్నాం మిసైలీలు తదితర భారీ ఆయుధాలను దక్షిణవియత్నాంలోకి చేరవేస్తున్నదని, దక్షిణ వియత్నాంలో విమానాశ్రయాలు నిర్మిస్తున్నదని అమెరికా ఆరోపించింది

ఆ ఆరోపణలను ఖండిస్తూ ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రిత్వశాఖ అమెరికా విదేశాంగ మంత్రిత్వశాఖకు ఇటీవల ఒక నోట్ పంపింది

ఉత్తర వియత్నాం ప్రభుత్వమూ, దక్షిణ వియత్నాం కాత్కాలిక విప్లవ ప్రభుత్వమూ రెండు కూడా పారిస్ శాంతి ఒప్పందం అంశాలను అచ్చిరంగా అమలు చేస్తున్నాయని పై పెచ్చు సైగాన్ ప్రభుత్వమూ, అమెరికా ప్రభుత్వమే ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నాయని నోట్ విమర్శించింది

ప్రపంచ ప్రజల అభిప్రాయాన్ని తప్పు మార్గాన్నిపట్టించడానికి, తాము దక్షిణ వియత్నాంలోకి తిరిగి చేయబోయేదుస్సాహసాలను సమర్థించుకోడానికి అమెరికా ప్రభుత్వంతమపై నీలాపనిందలు వేస్తున్నదని ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రిత్వశాఖ అంది

దక్షిణవియత్నాం అంతరంగిక వ్యవహారాల్లో జోక్యానికి అమెరికా ఇంకా సన్నద్ధి చెందలేదని, సైగాన్ ప్రభుత్వం పారిస్ ఒప్పందం అంశాలను ఉల్లంఘిస్తూనే వున్నదని విమర్శించింది

## వాన్‌దాన్ విమర్శ

ఇది యిలా వుండగా, వియత్నాం అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కొనసాగించేందుకు అమెరికా పథకాలు పన్నుతున్నదని, ఉత్తర వియత్నాం దినపత్రిక 'నాన్‌దాన్' నేడు విమర్శించింది

పారిస్ శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించడానికి సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని అమెరికా పురిగొల్పుతున్నదని ఆ పత్రిక పేర్కొన్నది.

"కమ్యూనిస్టులతో పోరాటం కొనసాగించడానికి తమ సైనిక శక్తిని ఇవే మోతాదులో ఇకముందు కూడా కొనసాగించడం ఇదుగుతుందని దక్షిణ వియత్నాం అధ్యక్షుడు జనరల్ గుయెన్‌వాన్‌థియూ ఇటీవల అన్న మాటలను ఆ పత్రిక ప్రస్తావించింది

# సిరియా, జోర్డాన్‌ల అంగీకారం

## దౌత్యసంబంధాల పునరుద్ధరణకు

అమ్మాన్, సెప్టెంబరు 15

తమ మధ్య దౌత్యసంబంధాలను పునరుద్ధరించుకోడానికి సిరియా, జోర్డాన్‌లు ఖార్తూమ్ ప్రాయంగా అంగీకరించాయని డి పి ఎ వార్తా సంస్థ తెలిపింది

1970 లో పాలస్తీనా శరణార్థులపై జోర్డాన్ సైనిక దళాలు దారుణంగా దాడి చేసి హింసలకు గురిచేసినందుకు విరసనగా సిరియా జోర్డాన్‌తో దౌత్య సంబంధాలను తెగతెంచుకుంది

# అయిదుగురు నీగ్రోల ఉరితీత

## దక్షిణాఫ్రికాలో

ప్రిటోరియం, సెప్టెంబరు 15

నిన్న ప్రిటోరియం సెంట్రల్ జైల్లో అయిదుగురు నీగ్రోలను ఉరితీశారు

దక్షిణాఫ్రికాలో ఈ సంవత్సరం ఉరి తీయబడిన నీగ్రోలసంఖ్య వీరితో 28 కి చేరుకుంది

హత్యా నేరంపై వారిని ఉరితీశారని రాయిటర్ విలేకరి తెలుపుతున్నారు

# అల్జీర్స్ సభ

## వ తిరేక కుట్రకు చిలీ ఉదాహరణ

—టిటో ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16

ప్రజాతంత్ర పద్ధతులలో ఎన్నికైన సాల్వాడార్ అలెండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన సైనిక కుట్రను యుగోస్లావియా అధ్యక్షులు టిటో విరోధంగా అంతం చేశారు

అల్జీర్స్ అలీన దేశాల సభ నిర్ణయాలకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదం ఏవిధంగా వ్యవహరిస్తుందో మాపేందుకు చిలీ సంఘటన ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు

సైనికియాలోని ఒక పట్టణంలో పెద్ద బహిరంగసభలో మార్షల్ టిటో శనివారం ప్రసంగించారు. విడుదలచేశారు.

అల్జీర్స్ శిఖరాగ్ర సమావేశం ముగిసిన కొద్ది రోజులలోనే ఒక ముఖ్యమైన సత్యరిపి కార్యాలయపట్ల విదారాన్ని కష్టం చేశారు

"మనం చిలీని కోల్పోయాం. అంతర్జాతీయ మితవాద శక్తులు, సామ్రాజ్యవాద శక్తులు వుణ్యమే అని న్యాయమయిన ప్రభుత్వం కూలద్రోయబడింది ఒక గొప్ప మనిషి, ఒక గొప్ప సహచరుడు అలెండి అనర్హుడ్చేత దారుణంగా హత్య చేయబడ్డాడు

దేశాన్ని మూతన శకం, పురోగతి, మహాంతంలైన పథనిపిందాలని భావించిన మహా మనిషికి శోకాన్ని అలెండి త్యాగి, ఆయన క్యాగాలు, బోధనాలు జరుపుతున్న లాటిన్ అమెరికా ప్రజలమ ఉద్దీప్తులను చేస్తాయి.

## బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి ఖండన

జకార్తా, సెప్టెంబరు 16

జకార్తా చిలీలో జరిగిన సైనిక తిరుగుబాటు సామ్రాజ్యవాదుల కుట్ర అని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి కమలీహుస్సేన్ నేడు ఢాకాలో పేర్కొన్నారు.

విద్యార్థుల సభలో మాట్లాడుతూ డాక్టర్ సాల్వాడార్ అలెండి నాయకత్వాన చిలీలో ప్రగతిశీల ప్రభుత్వం ప్రజాతంత్ర సోషలిజాన్ని ఏర్పాటుచేయాలని ప్రయత్నిస్తుండగా సామ్రాజ్యవాదశక్తులు, వారి కాకే దాస్లు యీ ప్రయత్నాన్ని నమ్ముచేశారు

బంగ్లాదేశ్‌లో కూడ అటువంటి కుట్ర జేసేందుకే సామ్రాజ్యవాదదేశాలు ప్రయత్నించవచ్చునని కమలీహుస్సేన్ అన్నారు

## కాలిఫోర్నియా ప్రొఫెసర్ల నిరసన

కాలిఫోర్నియా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, సాన్‌జోస్‌లోని మరో యూనివర్సిటీకి చెందిన 86 మంది ప్రొఫెసర్లు చిలీ సైనిక ముఠాకు అమెరికా సైనిక సహాయాన్ని నిలుపుచేయాలని డిమాండ్ చేశారు

వెనెజ్ విదేశీ సంబంధాల కమిటీ చైర్మన్ విలియమ్ ఫుల్‌బ్రైట్‌కు ఒక టెలిగ్రామ్ పంపిస్తూ తిరుగుబాటుద్వారా డాక్టర్ సాల్వాడార్ అలెండిని అధికారంనుండి తొలగించిన సైనికముఠా ప్రజాతంత్ర పద్ధతులను పూర్తిగా కాలరాచిందని పేర్కొన్నారు

## అనేక దేశాలలో నిరసన ప్రదర్శనలు

సైనిక తిరుగుబాటుకు వ్యతిరేకంగా అనేక దేశాలలో నిరసన ప్రదర్శనలు, సభలు కొనసాగుతున్నాయని జకార్తాలోని వార్తాసంస్థ పిటికా తెలిపింది

మెక్సికోలో పెనిన్ టూల్ కర్మాగారం కార్మికులు సభ జరిపి తిరుగుబాటును ఖండిస్తూ అలెండికి జోహార్లర్పిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది

నిరసన సభలు యింకా సోఫియా, జెనీవా, హవానా, లెనిన్‌గ్రాడ్ అల్మాఅటా మిన్‌స్క్‌లలో కూడ జరిగాయి

# 75 గ్రామాలలో ప్రచార కార్యక్రమం

## నెల్లూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నిర్ణయం

నెల్లూరు, సెప్టెంబరు 17

నెల్లూరు జిల్లాలో 75 గ్రామాలలో అధిక ధరల నిరోధానికి ముమ్మరంగా ప్రచారం గావించటానికి 27 మొదలూను జిల్లాలో జయప్రదం గావించటానికి జిల్లా వ్యవసాయకార్మిక సంఘం కార్యవర్గ విస్తృతసమావేశం కార్యక్రమం తీసుకున్నది జిల్లాలో వ్యవసాయ కార్మికుల కూలిరేట్లు, జీతాలు, పెట్టుబడులను సమావేశంలో వివరించడం జరిగింది

ఈనెల 14 వ తేదీన యిక్కడ శ్రీస్వర్ణ వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అన్ని తాలూకాలనుండి 100 మంది ముఖ్య కార్యకర్తలు, కార్మికులు హాజరయ్యారు

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి విల్లసుందరాడ్డి గతరెండు మాసములుగా జరిగిన అధికధరల వ్యతిరేకాందోళనను, సంఘ అధ్యక్షులు శ్రీ కోండ్రు సుబ్బారావు నిజయవాడలో జరిగిన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ విస్తృతులను వివరించారు

ఆహార ఆందోళన, దొంగనిల్వల వెలికితీత ఉద్యమ ఆమరణాలను కార్యకర్తలు తర్వల్లో తెలియజేశారు జిల్లాలో చేపట్ట వలసిన కార్యక్రమాన్ని శ్రీయుతులు చివటంబరం, వేమయ్యలు వివరించారు

వాకడిపోలు బండలు తూముల సమస్యపై సమావేశం తీర్మానం ఆమోదించింది

మూలింపాటి బాలభాస్కరరావు, తక్కెడశిలా కొండయ్యల మృతివట్లనూ, ఆహార ఆందోళన, కూలిరేట్ల పెంపు ఆందోళన సందర్భంగా కాల్పులకు గురై మరణించిన వారి పట్లనూ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ సమావేశం తీర్మానాలను ఆమోదించింది

ఇండస్టలాలు, వాకడిపోలు, ఆహార సమస్యపై వివిధ గ్రామాలనుండి వచ్చిన అర్జీలను సమావేశం అనంతరం జిల్లాసంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు వేమయ్య, చిదంబరం నాయక్వాన కలెక్టరుకు అంద చేయటం జరిగింది

# కృష్ణా జిల్లాలో ఘెరావోకు సన్నాహాలు

## వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

విజయవాడ, సెప్టెంబరు 16

ఈ నెల 27 వ తేదీన జరిగే ప్రభుత్వ ఆఫీసుల ఘెరావోను విజయవాడ, గుడివాడ, బందరు పట్టణాలలో జయప్రదం గావించటానికి ప్రతిఖాలూకాల్లోను వ్యవసాయకార్మిక వర్గాలు ఈనెల 20 లోగా సమావేశాలు జరిపి కార్యక్రమం తీసుకోవాలని కృష్ణాజిల్లావ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గం పిలుపు యిచ్చింది

కార్యవర్గ సమావేశం ఈ నెల 12 న శ్రీ జి. యస్. ఆర్. ఆంజనేయులుగారి అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

ప్రారంభంలో తూర్పూములు తుడ్లచేసి హత్యచేసిన శ్రీ మాలెంపాటిబాలభాస్కరరావు స్మృతిపట్లనూ, ఒంగోలు జిల్లా యువజన నాయకులు శ్రీ తక్కెడశిల కొండయ్యల అకాల మరణానికి సమావేశం సంతాపం తెలిపింది

రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జల యల్లమందా రెడ్డి, కేంద్ర రాష్ట్ర సంఘ నిర్ణయాలపై రిపోర్టు యిచ్చారు. వచ్చే రెండు మాసాలలో వ్యవసాయ కార్మిక సంఘం తీసుకోవలసిన నిర్ణయాలను వివరించారు.

వాకడిపోలు పెట్టెంటబానికి, ఆహార ఆందోళనను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయటానికి, వరికోతల కూలి రేట్లు పెంపుకు గ్రామాలలో విరివిగా కృషి చేయాలని కార్యవర్గం తెలిపింది.

# చిలీ ఘటనల పూర్వాపరాలు

(ఐ పి ఎ ప్రత్యేక విలేకరి)

చిలీలో ప్రజాతంత్ర పద్ధతులలో ఎన్నికయిన అధ్యక్షులు సాల్వాడార్ అలెండీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైనిక, పోలీసు శక్తులు జరిపిన తిరుగుబాటు కుట్ర అమ్మదయం, ప్రజాస్వామ్యంకై లాటిన్ అమెరికా ప్రజలు జరుపుతున్న పోరాటాలకు ఎదురుదెబ్బ.

లాటిన్ అమెరికాలో పెట్టుబడిదారీయేతర అభివృద్ధికి ప్రతీకగా నిలిచిన చిలీ పాపులర్ యూనిటీ ప్రభుత్వం, యువకులు, మేధావులు కార్మికుల నూతన ఉత్సాహాన్ని మూకుమ్మడి హత్యాకాండ ద్వారా అణిచివేయాలనే ప్రయత్నం జరిగింది అధ్యక్షులు సాల్వాడార్ అలెండిని పాసిస్టు మిలటరి ఎర్రకులలో హత్యచేసి ఆయన భౌతిక కాయాన్ని రహస్యంగా పూడ్చిపెట్టారు.

చిలీలో ప్రగతిశీల ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు పనిచేస్తున్న ప్రభుత్వవ్యతిరేక శక్తులు తిరుగుబాటు చేసుకు వున్నాయనే విషయం స్పష్టం అతితీవ్రవాద ప్యాట్రియా బిలిరేజెడ్ (పాడర్ లిండింగ్‌బిలిర్టీ) పార్టీ నుండి మితవాద అభివృద్ధి నిరోధక పెట్రిలిస్టుల దాకా మొత్తం అలెండి వ్యతిరేక శక్తులన్నీ కలకాలు పిరికి సి ఐ ఏ, అమెరికా గుత్త పెట్టుబడిదారీ సంస్థలయిన ఐ టి. టి. కొన్నెకాట్ రాగికంపెనీ తదితర మైనవారి తోడ్పాటువుంది.

అలెండీప్రభుత్వం గతంలో కమక్కొన్న అనేక రాష్ట్రమెంట్లు ప్రభుత్వ వ్యతిరేక శక్తులకు సి ఐ ఏ, ఆర్థిక సహాయాన్ని అందించడమేగాక అధికారాన్ని పాసిస్టులు హస్తగతం చేసుకున్న తరువాత ఉపయోగించేందుకు డి సి 3 విమానాలు దిగే స్థలం, రేడియో స్టేషన్ల ఏర్పాట్లకు సంబంధించి సవివరమయిన పథకాన్ని రూపొందించినట్లు వెల్లడి చేశాయి

తిరుగుబాటుకు కొద్దిరోజులముందు బొలీవియా పైన్యాలు చిలీ సరిహద్దుకు చేరుకున్నాయి చిలీ పదే జలాలలో అమెరికా యుద్ధ నౌకలు గస్తీ తిరుగుతున్నాయి. కొద్ది సంవత్సరాలక్రితం డొమినికన్ రిపబ్లిక్‌లో యిదే విధంగా అమెరికాజోక్యం చేసుకున్నదున యీ పరిణామాలు గణనీయమయిన ప్రాధాన్యత వుంది

1970 సెప్టెంబర్ ఎన్నికల అనంతరం అలెండీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి ప్రారంభమయిన కుట్రలకు ప్రస్తుత సైనిక తిరుగుబాటు పరాకాష్ఠ మితవాద శక్తులు క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ(గతంలో చిలీ అధికారపార్టీ, యీపార్టీ మాజీ అధ్యక్షులు యాడ్వార్డోఫ్రీ చిలీ మాజీ అధ్యక్షులు కూడ) అలెండీ ప్రభుత్వాన్ని కూలనోసారివియ్యరాదని నిర్ణయించుకున్నాయి

అలెండి ప్రభుత్వం అనేక రాయితీలు విజయవంతంగా ఎదుర్కొనడమేగాక అమెరికా పెట్టుబడులు జాతీయం, ప్రత్యేకంగా ఐ. టి. టి., కొన్నెకాట్ రాగి గనుల స్వాధీనం వంటి అనేక ప్రధాన సంస్కరణలు చేసింది. కార్మికుల, సామాన్య ప్రజల పని, జీవన పరిస్థితుల మెరుగుకు అనేక చర్యలను అలెండీ ప్రభుత్వం తీసుకున్నది

చట్టబద్ధంగా అలెండీ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు1973 మార్చిఎన్నికల్లోమారీంచి రెండు వంతుల మెజారిటీని సాధించవచ్చునని మితవాదపార్టీలు భావించాయి అయితే పాపులర్ యూనిటీ(పంట్ పరిన్ని ఓట్ల ఆధిక్యతతో విజయాన్ని సాధించింది (1970 ఎన్నికలలో 36 1 శాతం ఓట్లురాగా 1973 ఎన్నికల్లో 44 శాతం ఓట్లుపెరిగాయి

పాపులర్ యూనిటీ(ప్రంట్‌కు అభించిన మెజార్టీ అలెండీ ప్రభుత్వాన్ని కూలదోయవచ్చుననే మితవాదశక్తులకుతీవ్రనిరాశకలిగించింది. తత్ఫలితంగా ప్రభుత్వ వ్యతిరేక శక్తుల ఆర్థిక రంగంలో విచ్ఛిన్న కార్యకలాపాలను తీవ్రతరం, పాసిస్టు శక్తుల అధికారాన్ని స్వాధీనం చేసుకునేందుకు వీలుగా గందరగోళ పరిస్థితిని సృష్టించారు వాస్తవానికి సి ఐ ఏ-ఐ టి టి సహకారంలోనే యీ విదారాలు వున్నాయి ఈ పథకాన్ని అమెరికా జర్నలిస్టు జాన్ అండర్సన్ వెల్లడి చేయగా, వాటర్‌గేట్ విచారణలో ధృవీకరించబడింది

ఆర్థిక రంగంలో విద్రోహ చర్యలతో పాటు ప్రభుత్వ వ్యతిరేక శక్తులు పెట్రోలిస్తు దారులచేతులు పాపులర్ యూనిటీ ప్రంట్ అనుయాయులు, అధ్యక్షుని అంగరక్షకులు హత్య చేయబడ్డారు 700 సార్లకు పైగా బాంబింగ్ జరిగింది యీ బాంబుదాడులలో బ్రిడ్జిలు, విద్యుత్, నీటి సరఫరా మొదలయిన వాటికి తీవ్ర నష్టం సంభవించింది జూలైలో 40 వేల మంది ప్రక్కుయజమానులు లాకౌట్ ప్రకటించారు రైల్వే ఉద్యోగులు యువకులు ప్రక్కు డ్రైవర్లు బహిరంగంగా 24 గంటల పాటు పనిచేసినా వస్తువుల రవాణా దెబ్బతిన్నది

మంత్రివర్గంలోకి అధ్యక్షులు అలెండీ తీసుకొచ్చిన సైనికాధికారులు పెట్రోలిస్టులు సైనా, ప్రక్కు యజమానులపైనా గట్టి చర్యలు తీసుకునేందుకు నిరాకరించారు క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ డాక్టర్ యితర ఉన్నతోద్యోగులు సమ్మెలను నిర్వహించింది వారు కొన్నెకాట్ రాగి గనులలో సమ్మెను కూడ రెచ్చగొట్టారు. అన్నిటికన్న ముఖ్యంగా పరిస్థితి నెమర్కొనేందుకు అవసరమయిన అధికారాలను అలెండీ ప్రభుత్వం తీసుకోకుండా పార్లమెంటులో మెజారిటీవున్న మితవాద పార్టీలు నిరోధించాయి

మంత్రివర్గంలో చేరిన సైనికాధికారులు రాజీనామా చేశారు ఇప్పటివరకు రాజ్యాంగబద్ధంగా ఎన్నికయిన ప్రభుత్వాలను బలపరిచే సైన్యంలో స్పష్టమయిన విభజన ఏర్పడింది

జూన్ 19, 29 తేదీల్లో రెండు సైనిక తిరుగుబాటు ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రయత్నాలను అలెండీకి అనుకూలంగా సంఘటితమయిన లక్షలాది మంది కార్మికులు త్రిప్పికొట్టారు అనేక మంది కార్మికులు అయుధాలు చేపట్టారు. ఇప్పుడు సైనిక ముఠాకు వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టి, తీవ్ర ప్రతిఘటనను యిస్తున్నవిధానే ఇంకా అనేక ఫ్యాక్టరీలు కార్మికులు అధీనంలోనే వున్నాయి రెండులక్షల మంది సభ్యత్వంగల చిలీ క్రిస్టియన్ యూనియన్ సెంటర్ ఫ్యాక్టరీలను అధీనంలో వుంచుకుని, పైన్యాన్ని ప్రతిఘటించవలసిందిగా పిలుపునిచ్చింది

అక్కడ పరిస్థితి యిప్పటికీ సంక్లిష్టంగా వున్నది. సైనిక ముఠాకు జాతీయోద్యమాన్ని పట్టుమాత్రమేవున్నదంటే తర్వాత పరిణామాలను నిర్ణయించేది సైన్యం ప్రధానంగా శాంతియోగో, వాల్పరైసో నగరాలలోనే కేంద్రీకరించబడివుంది. కాన్సెప్షన్ తదితరమయిననగరాలు పై సైనికపాలనక్రిందిలేవు.

బొలీవియా, పెరూల ద్వారా అమెరికా జోక్యం చేసుకోవచ్చునని భయం వున్నప్పటికీ, అవలంబనం చేతులు ముడుచుకుని కూర్చోలేదు అర్థంపైన యువకులు, సమర శీల పోరాట సంఘాలు పైనికి ముఠాకు వ్యతిరేకంగా పోరాడుతున్న చిలీ ప్రజలకు తోడ్పాటును ప్రకటించాయి. పైనికి బలగాలలో కూడ పూర్తి ఏకీభావం వున్నదని చెప్పలేం కొంతమంది జూనియర్ అధికారులు, అనేక మంది పైనికులు ఫాసిస్టులను, తిరుగుబాటు దారులను బహిరంగా వ్యతిరేకిస్తున్నారు

# త్వరలో ప్రజాప్రతినిధుల అసెంబ్లీ

## సిక్కిం చోగ్యాల్ వెల్లడి

కలకత్తా, సెప్టెంబరు 16

ఒక మనిషికి ఒక ఓటు ప్రాతిపదికపై తమ దేశంలో త్వరలోనే ప్రజలచే ఎన్నికైన అసెంబ్లీని రూపొందించడం జరుగుతుందని సిక్కిం చోగ్యాల్ నేడిక్కడ పేర్కొన్నారు

గాంగ్‌టక్ నుంచి ఢిల్లీ వెళ్ళుతూ కలకత్తా విమానాశ్రయంలో ఆగిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూఆయనపై విషయంతెలిపారు

ఎన్నికలు జరిపించే ఎత్తడాని రూపొందించడానికి భారత ఎన్నికల కమిషన్ ప్రస్తుతం కృషి చేస్తున్నదని తెలిపారు

సిక్కింలోని వివిధ రాగలవారికి సమాన ప్రాతినిధ్యం వుండాలని అదే సమయంలో ఒక మనిషికి ఒక ఓటు సూత్రాన్ని కూడా పాటించవలసి వున్నదని, వాస్తవానికి ఈ రెండు అంశాలను సమన్వయ పరచడం పెద్ద సమస్యేనని సిక్కిం చోగ్యాల్ అన్నారు

ఏది ఏమైనా ఎన్నికల పద్ధతిని రూపొందించే బాధ్యతను తాను విషయులకు అప్పగించానని చెప్పారు

పోలింగుంచి వచ్చి స్థిరపడిన వారికంటె సిక్కింలో పూర్వం నుంచి నివసిస్తున్నవారు సంఖ్యలో తక్కువే అయినప్పటికీ వారికి ఎన్నికల్లో సమాన ప్రాతినిధ్యం ఇవ్వవలసి వున్నదని అన్నారు

ఏర్పాటు చేయాలనుకుంటున్న అసెంబ్లీ పరిమాణంగూర్చి విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, "ఏర్పాటు చేయబోయే అసెంబ్లీ ప్రస్తుతంఉన్న సిక్కిం నేషనల్ కౌన్సిల్ కంటే కాస్త పెద్దదిగా వుండాలనే అనుకుంటున్నాం" అని తెలిపారు

సిక్కిం నేషనల్ కౌన్సిల్‌లో 24 మంది సభ్యులున్నారు అందులో 18 మంది రాజకీయ పార్టీలచే ఎన్నుకోబడినవారు అందరు రాజుచే నామినేట్ కాబడిన వారు ఉన్నారు.

ప్రస్తుతం సిక్కిం పరిస్థితిలో చాలా మార్పు వచ్చిందని ప్రభుత్వంపై ప్రజల్లో క్రమంగా విశ్వాసం పాదుకుంటున్నదని ఆయన చెప్పారు

సిక్కిం చోగ్యాల్ భారత్‌లో రెండురోజుల పాటు జరిపే పర్యటన సందర్భంగా విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో చర్చలు జరుపుతారు

# తిరుపతి దేవస్థానం ట్రస్టీలబోర్డు నిర్ణయం

తిరుపతి, సెప్టెంబరు 16

ప్రజల సౌకర్యార్థం తిరుపతిలో రెండు బస్‌లను నడపాలని నేడిక్కడ సమావేశమైన తిరుపతి దేవస్థానం ట్రస్టీబోర్డు నిర్ణయించింది

# ప్రత్యక్ష చర్యకు సర్వే ఉద్యోగుల సంఘ నిర్ణయం

ఏలూరు, సెప్టెంబరు 18

ప్రభుత్వ స్థాయిలోనూ, రెవిన్యూబోర్డు స్థాయిలోనూ సర్వే ఉద్యోగుల సమస్యలు చేయకపోయి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్నాయని, నవంబరు నెలాఖరులోగా సమస్యలు పరిష్కరింపకపోతే ప్రత్యక్ష తర్యకు దిగకతప్పదని ప్రదేశ్ సర్వే ఎంప్లాయీస్ సంఘ కార్యవర్గం యిటీవల సమావేశమై ప్రభుత్వాన్ని హెచ్చరించింది

సమావేశాన్ని సంఘాధ్యక్షులైన శ్రీ సి. ఆంజనేయులు నిర్వహించారు కొవ్వూరు, నర్సాపురం, ఏలూరు శాఖల అధ్యక్ష, కార్యదర్శులు కూడా యీ సమావేశానికి ఆహ్వానించబడినారు

ఎగువ జిల్లా సర్వే అండ్ బ్యాండు రికార్డు ఆఫీసులు రైతులకు శ్రీ ఎ వి సుబ్బయ్యపై వచ్చిన ఆరోపణలను విచారణ జరిపించాలని, విచారణ సవ్యంగా జరుగుటకై అదున్ని వెంటనే పదవి నుంచి సస్పెండు చేయాలని కోరింది

ఆంధ్ర తెలంగాణా సర్వీసులను 1968 నుండి విభిన్న దళలో విలీనం చేసి సభ్యులు ఆంధ్ర ఉద్యోగులకు అన్యాయం జరిగిందని, దాన్ని తొలగించడంలో దాలాన్యం జరుగుతూవున్నది గాన రాష్ట్రపతికి ఈ విషయమై విజ్ఞాపన పత్రం యివ్వాలని యీ సమావేశం తీర్మానించింది

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పూనుకున్నందుకు ఏలూరుకాళా కార్యదర్శి శ్రీ ఆదూరి సత్యనారాయణను సస్పెండు చేసింది

# ఈనెల 27 నుండి నిరాహారవ్రతం

## ఏలూరు మున్సిపల్ టీచర్ల నిర్ణయం

ఏలూరు, సెప్టెంబరు 18

ఏలూరు మున్సిపల్ కమిషనర్, (ప్రత్యేక అధికారి) ఉపాధ్యాయులపట్ల తన యిష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నందుకు నిరసనగాను, తమకోర్కెలను న్యాయమైన పద్ధతిలో పరిష్కరించాలని, లేదనో ఈ నెలలో నుండి మున్సిపల్ కార్యాలయంముందు నిరాహార వ్రతంసాగిస్తామని ఉపాధ్యాయులు ప్రకటించారు

మున్సిపల్ స్కేలు అమలుకు తమను నానా బాధలకు గురిచేస్తున్నారని, మే నెల నుండి జీతాలు యివ్వటం లేదని, గట్టిగా అడిగితే కక్ష సాధింపులు, సంఘ విచ్ఛిన్నానికి పూనుకుంటున్నారని, ఇంతమ్యూ కూడా నిరాకరిస్తూ తనిన మర్యాదకూడా పాటించటం లేదని తెలిపారు

1973 ఆగస్టు నెలాఖరు వరకు జీతాలు, అన్ని రకాల బకాయిలు పూర్తిగా చెల్లించాలని, పీఠికురిక్షా ప్రమాణం ప్రమోషన్యాయలను నియమించాలని, అక్రమంగా నియమించిన బాలని తొలగించాలని, పి ఎఫ్. అక్కౌంటులను కాపాడాలని, ఎల్.ఐ.సి. సంస్థకు పి. ఎఫ్ నుండి పాలసీల క్రింద డబ్బు చెల్లించకపోతే రాగలనష్టం ముప్పిపాలిటీయే భరించాలని పాఠశాలలో బోధన పరిశరాలను సరఫరా చేయాలని వీరు కోరుతున్నారు

ఇందులో కొన్ని ప్రధాన అంశాలనుజిల్లా రాష్ట్ర అధికారుల దృష్టికి టీచర్స్ ఫెడరేషన్ ఏలూరు బ్రాంచి తీసుకెళ్ళింది

# యం. బి. బి. యస్. ప్రవేశ పరీక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 15

రాష్ట్రంలో తెలుగును అధికారభాషగా ప్రకటించినప్పటికీ, మొత్తం పాఠ్యాంశాలు తెలుగులోకి మార్చినప్పటికిఉస్మానియా యూనివర్సిటీలో యం బి బి యస్. ప్రవేశ పరీక్షలు యీ సంవత్సరం ఇంగ్లీషులో జరిగాయి

ఈ పరీక్షలను ఇంగ్లీషులో నిర్వహించటంవల్ల హైదరాబాదు విద్యార్థి ఫెడరేషన్, స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాదు శాఖ విడి విడిగా చేసిన ప్రకటనలో యూనివర్సిటీ అధికారులను విమర్శించాయి

తెలుగులో తిరిగి యం బి బి. యస్. ప్రవేశ పరీక్షలను నిర్వహించవలసిందిగా డిమాండు చేశాయి.

# పురుగు మందుల కొట్ల ముఠా

## కార్మికుల సమ్మె

### గుంటూరులో

గుంటూరు, సెప్టెంబరు 18

గుంటూరులో పురుగు మందుల కొట్ల ముఠా కార్మికులు ఈనెల 15 వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారు. కూలీ రేట్లు పెంపుదలను డిమాండ్ చేస్తూ వీరు సమ్మె చేస్తున్నారు.

80 కొట్లకు సంబంధించి సుమారు 400 మంది సమ్మెలో పాల్గొంటున్నారు

యూనియన్ కోరిన విధంగా కూలీ రేట్ల పెంపుకు అంగీకరిస్తూ 10 కొట్ల యజమానులు ఒప్పందంపై సంతకాలు చేశారు

ఈ సమ్మె పట్టణ లాగుబుండ్ల ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యాన జరుగుతున్నది

# హనుమాన్ జంక్షన్ రైల్‌మిల్లుల నుండి రైల్వే ఆస్తి స్వాధీనం

విజయవాడ, సెప్టెంబర్ 18

తమ్మిసు గోదావరి జిల్లా హనుమాన్ జంక్షన్, వసంతవాడల్లో రెండు రైస్ మిల్లులపై రైల్వే భద్రత దళాలు శుక్రవారం దాడిచేసి పైనమో బెల్టులు స్వాధీనం చేసుకున్నాయి

ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టు చేశారు వారిని ఏలూరు అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ముందు నిన్న ప్రవేశపెట్టగా రిమాండ్ విధించారు రైల్వే అధికారులు అక్రమంగా ఉంచుకున్న నేరంపై వారిపై కేసు రిజిస్టరు చేయబడింది అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ మీనన్ చర్యనే క్షణంలో దర్యాప్తు కొనసాగుతోంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి నారప్ప సబ్‌ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు పై దాడులు జరిపారు.

# పి.గో.జిల్లా కలెక్టర్‌గా కుమారస్వామిరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 17

వరిశ్రమల శాఖ అడిషనల్ రైతెక్టర్ శ్రీ జి కుమారస్వామిరెడ్డినిపశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్‌గా నియమించినట్లు నేడిక్కడ విడుదలకాని అధికార ప్రకటనలో తెలియ చేశారు

# మైసూరు రాష్ట్రంలో పరిస్థితి మెరుగు

బెంగుళూరు, సెప్టెంబరు 16

మైసూరు రాష్ట్రంలో నేడు పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు తెలుస్తున్నది రాష్ట్రంలో ఎక్కడకూడా నేటి సాయంత్రం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని ఇక్కడికి అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది

కర్ఫ్యూను తిరిగి తొలగించటాన్ని బెంగుళూరు విశ్వవిద్యాలయం మరో వారంరోజుల పాటు వాయిదా వేసింది

# బాల భాస్కరరావు స్మారక స్థూపం

## దివితాలూకా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

చల్లపల్లి, సెప్టెంబరు 17

మూస్వామ్యవర్గ శక్తులను, కమ్యూనిస్టు వ్యతిరేకుల కసాయితనానికి బలియైన మూలెంపాటి బాలభాస్కరరావు స్మృతి చిహ్నంగా ఒకస్థూపాన్నివిమ్మగడ్డగ్రామంలో నిర్మించాలని దానిని ఈనెల 23 న ఆవిష్కరించాలని దివితాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గంయీనెల 15నయితర్కడసమావేశమై నిర్ణయించింది

సమావేశానికి శ్రీ దేవసుందరరావు అధ్యక్షత వహించారు సమావేశం ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి సామంతాతి తెలియచేసింది

# చ

# గిద్దలూరు తాలూకాలో తీవ్ర కరువు పరిస్థితి

గిద్దలూరు, సెప్టెంబరు 15

ప్రకాశంజిల్లా గిద్దలూరు తాలూకాలో గత 10 సంవత్సరాల్లో ఐదుసార్లు కరువు వచ్చింది ఈ సంవత్సరంకూడా కరువు పరిస్థితి తీవ్రంగావుంది

ఈ సంవత్సరం ఇంతవరకూ అనువైన వర్షం పడకపోయినప్పటికి అప్పుడప్పుడూ పడిన జల్లులకు కొందరు విత్తనాలు చల్లారు అవికూడా ఇప్పుడు ఎండిపోతున్నాయి వరి నాట్లు యింతవరకు పడలేదు నాట్లు ఎండి పోయాయి పలితంగా 20 వేల ఎకరాల మాగాణి, తీవ్రంగా వుండిపోయింది. ఇప్పుడు ఒకవేళ పెద్ద వర్షాలు కురిసినా నాటుపెట్టటానికి వరినాట్లుమాత్రం లేవు

ఎరువుల వేతకు చాలా యిబ్బంది ఏర్పడింది రైతులు వల్లమాల కొండలకు బండ్లు కట్టుకొని వెళ్ళి నాలుగైదు రోజులకు ఒక బండి గడ్డి తెచ్చుకుంటున్నారు. మెట్ట పంటల్లే గాక చీనా రోటలు కూడా (బత్తాయి) ఎండి పోయాయి

తాలూకా అంతటా మంచినీటి కొరత తీవ్రంగా వుంది సమస్య తీవ్రతను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు వర్షాలు ఎప్పుడయని చెప్పటం, కరువుసహాయక పనులను నిలుపు చేయటం హాస్యాస్పదంగా వుంది

## కరువు పనుల తీరు

జనాభా నిష్పత్తి ప్రకారం కరువుపనులు, అప్పులు ఎంపికీ, ఆహారధాన్యాల ఎంపికీ జరగాలని తాలూకా అభివృద్ధి కమిటీ చేసిన తీర్మానాన్ని అధికారులు బుట్టదాఖలు చేశారు.

రెండువేల జనాభా గలిగిన కోట ఎంచాయతీకి రెండు లక్షల రూపాయలు, 5 వేల జనాభాగల రాచర్లకు వేయి రూపాయలు మాత్రమే మంజూరు చేశారు

నియ్యం ఎంపికీ 150 కార్డులున్న ఒక వాడుకు 20 బస్తాలు, 250 కార్డులున్న వాడుకు కూడా 20 బస్తాలు యిస్తున్నారు.


## చెడుగుడు పోటీలు

కృష్ణాజిల్లా తివ్వనగుంట గ్రామములో 24-9-73 నుండి 27-9-73వరకు చెడుగుడు పోటీలు జరుగును. స్టేట్ ప్లేయర్సు పాల్గొనరాదు. 6 మైళ్ళు ఎక్కువ వున్న గ్రామాల నుండ పాల్గొన్నవారికి భోజన వసతి కలదు

తి 20-9-73 వరకు ఎంట్రీలు స్వీకరింపబడును టీ ము ఫీ జు రు 6/- లు

M శివాజీరావు
ఆర్గనైజింగ్ కమిటీ
తివ్వనగుంట - గన్నవరం తాలూకా

బస్సురూటు : గుడివాడ-హనుమాన్ జంక్షన్ రూటులో అడుగొంనుకు 1 మైలుదూరము.

# విశ్వేశ్వరరావుకు నేషనల్ అవార్డు

మచిలీపట్నం, సెప్టెంబరు 17

మచిలీపట్నంలోని జాతీయ కళాశాల శ్రీ సాయిబాబా పెషల్ మున్సిపల్ ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ అయిలూరు విశ్వేశ్వరరావుకు భారత ప్రభుత్వపు 1973 సంవత్సరపు నేషనల్ అవార్డు లభించింది

ఈయన 27 సంవత్సరములుగా, ఉపాధ్యాయ వృత్తిలో వుంటూ. దాన్యకటకపురం శ్రీ సాయిబాబా స్పెషల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి, కారకులైనారు.

బీద విద్యార్థులకు ఎంతలు, పుస్తకములు,ఇచ్చి పాఠశాలకు రప్పించుట ఈయన ప్రత్యేకత స్కౌటింగ్ గైడింగ్‌లో ఈయన డిస్ట్రిక్ట్ బాడ్జుదారు - క్వార్టరు మాష్టరుగా- కృష్ణాజిల్లా బాల్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాంపులను అనేకములను నిర్వహించియున్నారు లోగడనే కృష్ణాజిల్లా విద్యాశాఖవారు వీరిని ఆదర్శ ఉపాధ్యాయుడుగా ఎన్నాయించినది

# సమైక్య రాష్ట్రంలోనే అభివృద్ధి

తెనాలి, సెప్టెంబరు 16

సమైక్య రాష్ట్రంలోనే అభివృద్ధికి అవకాశమున్నదని, సమైక్యరాష్ట్ర ఎరిటిలోనే సమస్యలు శాశ్వత పరిష్కారాన్ని అందిందాలని కేంద్రప్రభుత్వాన్ని, రాష్ట్ర కాంగ్రెసు నాయకులనుకోయితూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సోషలిస్టు ప్రంటు సర్కాడు జిల్లాం ప్రాంతీయ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం తీర్మానించింది

ఈ సమావేశం ఈ నెల 12 న తెనాలిలో శ్రీ టి కె ఆర్ శర్మ అధ్యక్షతన జరిగింది.

ప్రంటు పెడ్రసిడెంట్ సభ్యులు శ్రీ నన్నపనేని వెంకట్రావు, శ్రీ నాథం నరసింహారావు, శ్రీ టి వెంకట్రామయ్య ప్రసంగించారు.

త్వరలో ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పి, భూసంస్కరణలు ఎట్టిన అప్పులపై కరిమితి వగైరా అత్యవసర కార్యక్రమాలు సత్వరం అమలుజరిపాలని, నిత్యావసర వస్తువుల వ్యాపారాన్ని జాతీయం చేయాలని, అక్రమ నిల్వదారులు, బ్లాకు మార్కెటుదారుల దోపిడీని, దొంగ రవాణాను అరికట్టి కఠినశిక్షలు, రేషన్ షాపులలో నిత్యావసరాలతో పాటు యితర నిత్యజీవితావసర వస్తువులు కూడా సరుసమైన రకంకు అందించాలని, మిగులు ధాన్యాన్ని గ్రేడెడ్ లెవీద్వారా సేకరించాలని అధిక రకం నిరోధక ఉద్యమంలో అరెస్టయిన వారందరిని విడుదలచేసి, వారిపై పెట్టిన కేసులు రద్దుచేయాలని కోరుతూ తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

# అమరజీవి అలెండీ

చిలీ ప్రజల ప్రియతమ నాయకుడు ఆ దేశాధ్యక్షుడు, ప్రగతిశీల మానవతా అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ రాజకీయవేత్త అయిన సాల్వడార్ అలెండీ గాసెన్స్ సాహసోపేతమైన ప్రజాసేవకుడు, మార్క్సిస్టు,రాజకీయ వేత్తయే గాక ప్రపంచ శాంతి ఉద్యమ నాయకుల్లో ఒకరు కూడాను. చిలీ ప్రజలు ప్రగాఢ గౌరవంతో ఆయన్ను "కామ్రేడ్ ప్రెసిడెంట్" అని పిలిచేవారు.

అలెండీ 1908 జులై 6 న. వాల్పరైజోరేవుపట్టణంలో జన్మించారు.ఆయన తండ్రి లాయరు చిలీ విశ్వవిద్యాలయానికి చెందిన వైద్యకళాశాలలో విద్యనభ్యసించి 1932 లో ఆయన పట్టాపొందారు. కళాశాలలో చదువుకునే రోజుల్లో, ఆయన జనరల్ ఇనెస్ నియంతృత్వానికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంలో యువకుడా పాల్గొని పెక్కుసార్లు జైలుశిక్ష అనుభవించాడు.

అలెండీ డిప్యూటీగావున్న రోజుల్లోనే ఆయన తండ్రి తీవంగా జబ్బుపడి మరణించారు. ఆయన తన తండ్రి జ్ఞాపకార్థం పరపన నిలచి, ప్రజల ఎయోజనాలకోసం జరుగుతున్న పోరాటానికి తన సర్వస్వం ధారపోస్తానని దీక్ష వహించారు

చిలీ విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షుడుగా ఆయన ఎనిచేశారు. విశ్వవిద్యాలయం ఎట్టావున్నకున్న తదనాత వైద్య వృత్తిలో ప్రవేశించారు కాని, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కొరకు పరితపిస్తోన్న ఆయన అందులో ఇమడలేక రాజకీయాలలో ప్రవేశించారు.

## రాజకీయ రంగంలో

చిలీ ప్రజల్ని బూర్జువా, భూస్వామ్య శక్తులనుండి,అమెరికన్ సామ్రాజ్యవాదుల దాడినుండి, విపత్కరపరిస్థితుల నుండి విముక్తి చేయడానికి మార్క్సిస్టు సూత్రాలే అదుపుతీయమైనవని ఆయన విశ్వసించారు. 1933 లో స్థాపించబడిన చిలీ సోషలిస్టుపార్టీ నాయకుల్లో ఆయనఒకరు. ఒక దశాబ్దం గడచిన తదనంతర ఆ పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

అలెండీ 1940 లో "చిలీ దేశం. సాంఘిక వైద్య సమస్యలు" అన్న గ్రంథాన్ని రాశారు చిలీ కార్మికవర్గంలో ప్రబలంగా వ్యాపించివున్న రోగాలకు పెట్టుబడిదారీ వ్యవస్థవలన ఏర్పడ్డదుస్థితి ఎంతో తులే కారణమని అందులో ఆయన సహేతుకంగా నిరూపించారు.

1937 లో అలెండీ నేషనల్ కాంగ్రెస్ (పార్లమెంట్) సభ్యులుగా ఎన్నికైనారు. 1939 నుండి 1942 వరకు పాపులర్ ఫ్రంట్ మంత్రివర్గంలో ఆయన ఆహార శాఖా మంత్రిగా పనిచేశారు (ఆ నాటి పాపులర్ ఫ్రంట్ ప్రభుత్వంలో చిలీ కమ్యూనిస్టుపార్టీ కూడా భాగస్వామిగా వుంది.) 1945 నుండి 1950 లో ఆయన అధ్యక్ష పదవికి ఎన్నికయ్యేవరకు సెనేట్ (ఎగువసభ) సభ్యులుగావున్నారు కొంతకాలం సెనేట్ ఉపాధ్యక్షులుగాను, మరికొంతకాలం అధ్యక్షులుగాను పదవులను నిర్వహించారు. రిపబ్లిక్ అధ్యక్ష స్థానానికి కూడా ఆయన పలుసార్లు పోటీ చేశారు

## శాంతి యోధుడు

సామ్రాజ్యవాదాన్ని, యుద్ధోన్మాదాన్ని అలెండీ తీవ్రంగా ద్వేషించారు. శాంతి, దేశదేశాల ప్రజల స్వేచ్ఛాస్వాతంత్ర్యాల అభ్యున్నతి పాటనకు ఆయన కంకణం కట్టుకున్నారు. ప్రపంచ శాంతి సమితి అధ్యక్షవర్గం 1972 అక్టోబరులో చిలీ రాజధానిలో సమావేశమైనపుడు ఆయన అందులో పాల్గొన్నారు. శాంతి పోరాటానికి గొప్ప దోహదం చేసినందుకు ఆయనకు ప్రెడరిక్ జాలియో కూరీ శాంతి స్వర్ణపతకం బహూకరించబడింది.

"శాశ్వత మధ్య శాంతి పెంపుదల కోసం"అమోఘమైన కృషిచేసినందులకు లెనిన్ అంతర్జాతీయ శాంతి బహుమతి ఈ ఏడాది మే మాసంలో యివ్వబడింది.

సమ్రత, ప్రగతిశీల భావాలుమూర్తీభవించిన అలెండీకి చిలీ ప్రజలల్లో అపారమైన ఎలుకలుండి వుండి. సామ్రాజ్యవాదాన్ని, యుద్ధోన్మాదాన్ని, వ్యతిరేకించి పోరాడే సోవియట్ యూనియన్ అంటే ఆయనకు బహుజంగానే అప్యాయత వుండేది.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం లాటిన్ అమెరికన్ దేశాలలోని ప్రజాతంత్ర శక్తులు, సంఘటితపడి అమెరికన్ సామ్రాజ్యవాదులను, వారి తొత్తులను ఎదుర్కొనడానికి దళకు చేపట్టున్నాయి. క్యూబాలో సోషలిస్టుశక్తుల విజయం సాధించడంతో లాటిన్ అమెరికాలో అదుపోవడం అయింది.

## అధ్యక్ష పదవి

శాంతికోసం తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనేందుకు, లాటిన్ అమెరికా దేశాల ప్రజలు దీర్ఘకాలంగా సాగిస్తున్న పోరాటాల ప్రవాహ కంద్రాల్లో చిలీ ఒకటిగా వుంది. 1970 సెప్టెంబరులో ఆ దేశంలోని సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, రాడికల్సు, సోషల్ డెమోక్రాట్సు, మరి మూడు అతివాద పార్టీలు కలసి "రెస్ట్ పాప్యులర్ యూనిటీ బ్లాక్ (అతివాద ఐక్య ప్రజా సంఘటన)గా ఏర్పడ్డాయి. ఈ బ్లాక్ తరపున అలెండీ అధ్యక్ష పదవికి పోటీచేసి అతండ విజయాన్ని సాధించాడు. ఈ విజయాన్ని చూచి చిలియన్ శ్రామిక ప్రజలే గాక, ప్రపంచ వ్యాప్తంగా వున్న ప్రగతిశీల శక్తులు కూడా ఎంతో ఆనంద పడ్డాయి.

అలెండీ విప్లవ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తదనంతర భూపంస్కరణలను అమలు పర్చింది. బ్యాంకులు, పెద్ద ఫ్యాక్టరీలపై ప్రభుత్వ ఆజమాయిషీని ఏర్పాటు చేసింది. దీర్ఘకాలంగా అమెరికన్‌గుత్తపెట్టుబడిదారుల పిడికిటిలోవున్న రాగిగనులను జాతీయంచేసింది. (ఈగనుల నుండి అమెరికన్ పెట్టుబడిదారులు ఏటా 90 కోట్ల రూపాయల లాభాలను గడించుకుంటున్నారు) ఈ స్వల్ప కాలంలోనే కార్మికుల వేతనాలు 66 శాతం పెరిగాయి. పేదలు పుష్కలంగా పోషణ సమాన పనికి; సమాన వేతనం యిచ్చే పద్ధతి ప్రవేశపెట్టింది. గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచడానికి అనేకా పథకాలు చేపట్టబడ్డాయి.

ప్రపంచ వ్యాపితంగా కోట్లాది ప్రజల హృదయాలను చూరగొన్న అలెండీ అమరజీవి. చిలీ దేశ చరిత్రలోనేగాక లాటిన్ అమెరికా చరిత్రలోకూడా ఆయన జీవితం సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది.

—దేవ్


## పాల్వంచలో రు. 15 వేలు విలువ చేసే బియ్యం స్వాధీనం

కొత్తగూడెం, సెప్టెంబరు 17

పాల్వంచలోని ఒక దుకాణం నుండి రు. 15 వేల విలువచేసే అక్రమ బియ్యం నిల్వలను గత శనివారం డిప్యూటీ తాసీల్దారు శ్రీ ఏ. రామబ్రహ్మాచారి స్వాధీనం చేసుకొన్నారు.

ఆదేరోజున ఒక బొగ్గు లారీని కొత్తగూడెం రర్యల్ స్టేషన్ సూపరింటెండెంటు శ్రీ కె. కృష్ణమూర్తి పట్టుకున్నారు.

ఈ లారీని పట్టుకొనడంలో కె.టి.పి.సి. వర్కర్సు యూనియన్ నాయకులు ఆయనకు సహకరించారు.

పాల్వంచలోని రర్యల్‌స్టేషన్‌కు బొగ్గును తెస్తున్న గూడ్సురైలునుండి, ఈ బొగ్గు కొంగరింపబడిందని తెలియవచ్చింది.

19-9-73 రాత్రి
గం. 9-30 లకు విజయవాడ (వి) హైద్రాబాదు (సి) కేంద్రములలో చిత్రకల్పనవారి

అందాల రాముడు
ఈస్ట్‌మన్ కలర్
చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి!

తప్పక చూడండి!
పటమట-దుర్గామహల్‌లో 189వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కె. రాఘవ
కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వాసరి నారాయణరావు
తారకరామారావు

నేడు చూడండి!
భక్త తుకారాం
లక్ష్మీ పిక్చర్స్




కోటిరూపాయల వ్యయంతో ప్రపంచమంతా పరుగుటింలి
నిర్మించిన కనీవినీ ఎరుగని చిత్రం!
మీ కుటుంబ సమేతంగా...
ఎక్సపో 70లో విహరించండి!
చూడండి....
గాజుశ్రీ సమర్పించు.. ఎమ్.జి.ఆర్ ప్రధానపాత్రలో
లోకం చుట్టిన వీరుడు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం ఎమ్.జి.ఆర్
రాజశ్రీ రిలీజ్

మహిళాలోకమంతా ప్రశంసిస్తున్న దుర్గా నూతనతార లత...

కట్టుకున్న భర్తజైలులో మగ్గుతూవుంటే... భోగభాగ్యాల్లో తులతూగిన ఈమెని 'త్యాగమూర్తి' అని స్త్రీలంతా ప్రశంసిస్తున్నారు!

ఎందుకు? చూడండి!



జయప్రద ఆర్ట్ పిక్చర్స్
గాంధీ పుట్టిన దేశం
నిర్మాత: ప్రభాకరరెడ్డి M.A., B.L.,
స్క్రీన్‌ప్లే దర్శకత్వం: పిలమ్మీదీపక్
పూర్ణాలలిజ్



## ముఖ్యమైన వార్త



నెలకు రు. 10 లు వాయిదా పద్ధతిన గ్రామాన్నిస్తారు పొందండి.
మీకు పొందిన "రాకీ" 1973. సంవత్సరముల గ్యారంటీతో 4 బ్యాండ్లు ఆల్‌వర్డ్ జపాన్ మోడల్ గోల్డెన్ క్యాబినెట్, వెదర్ ప్రూఫ్‌గలది దర రు 200/-లకు తగ్గించబడినది.
మీ అడ్రసును హిందీలో గాని, ఇంగ్లీషులోగాని వ్రాస్తూ, మీ ఆర్డరును పంపండి.

ROCKY COMPANY
10/84 Old Rajendra Nagar, New Delhi-60.
DAM/73

## గొప్ప సదవకాశం

ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్‌ఫేర్‌ఫండ్ రాఫిల్

| | |
|---|---|
| మొదటి బహుమతి | ఐదు లక్షలు |
| రెండవ బహుమతి | మూడులక్షలు |
| మూడవ బహుమతి | ఒక లక్ష |
| నాలుగవ బహుమతి | యాభై వేలు |
| ఐదవ బహుమతి | ఇరవై ఐదువేలు |

ఇంకా అనేక ఇతర బహుమతులు-మొత్తం 13½ లక్షల బహుమతులు
మీ అదృష్టాన్ని పరీక్ష చేసుకోండి. వెంటనే టికెట్లు కొనండి.
అన్ని పోలీస్ స్టేషన్లలోనూ, పోలీస్ ఆఫీసుల్లోనూ లభ్యమవుతాయి.
టికెట్ ఒక రూపాయి మాత్రమే



Ready For Sale !! Rush Your Order Today !!!

## Soviet Novels Series
### Famous Novels Of Soviet Writers

| | | | Pages | Price |
|---|---|---|---|---|
| 1 | Mother | Maxim Gorky | 450 | 2-75 |
| 2 | Resurrection | Tolstoy | | 6-00 |
| 3 | The Idiot (In two Parts) Each Part | Fydor Dostoyevsky | | 5 50 |
| 4 | How the steel was tempered (In two Parts) Each Part | Nikolai Ostrovsky | | 4-00 |
| 5 | No Ordinary Summer (In two Parts) Each Part | Konstantin Fedin | | 6-00 |
| 6 | Ordeal (In two Parts) Each Part | Alexei Tolstoy | | 7-00 |
| 7 | Virgin Soil Upturned (In two Parts) Part I Part II | Mikhail Shalakhov | | 3-80 4-00 |
| 8 | The Road To Life (In three Parts) Each Part | Makarenko | | 1-85 |
| 9 | The Fisherman s Son | Vilis Lacis | 631 | 3-00 |
| 10. | Two Captains | Veniamim Kaverin | 670 | 4-90 |
| 11. | The Conflagration | Konstantin Fedin | 566 | 4-00 |
| 12. | The Hot Snow | Yuri Bondarev | 525 | 4-25 |
| 13. | Girls | Boris Bedny | 268 | 2-30 |
| 14. | The Forty First | Boris Lavrenyov | 190 | 2-05 |
| 15. | Sequel to a Legend (From the diary of a young Man) | Anatoly Kuznetsov | 300 | 0-85 |
| 16. | Early Joys | Konstantin Fedin | 518 | 3-20 |
| 17. | Volokolamsk Highway | Alexander Bek | 372 | 2-40 |
| 18. | The Dawn of Colchis | Konstantin Lord Kipanidze | 398 | 3-00 |
| 19. | Siberia | Georgi Markov | 446 | 3-00 |
| 20. | Amur Saga | Nikolai Zadornov | 581 | 4-60 |
| 21. | Restless Youth | Fyodor Gladkov | 265 | 1-70 |
| 22. | The Last Shots | Yuri Bondarev | 305 | 1-45 |
| 23. | A Village Detective | Vil Lipatov | 417 | 3-00 |
| 24. | Aelita | Alexei Tolstoy | 275 | 1-70 |
| 25. | Sannikov Land | Vladimir Obruchev | 371 | 2-40 |
| 26. | Notes from a dead House | Dostoyevsky | 340 | 3-00 |
| 27. | Stout Hearts | Dmitry Medvedev | 234 | 2-00 |
| 28. | Into the storm | Danil Granin | 340 | 4-10 |
| 29. | The Russian Forest | Leonid Leonov | 720 | 10-70 |

AVAILABLE WITH ALL LEADING BOOK SELLERS.
FOR FURTHER PARTICULARS PLEASE CONTACT:

VISALAANDHRA PUBLISHING HOUSE
ELURU ROAD : VIJAYAWADA-2.

VISALAANDHRA BOOK HOUSE
SULTAN BAZAR : HYDERABAD.


# దొంగ నిల్వల వెలికితీత ఉద్యమం

## ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు కమిటీ నిర్ణయం

ఒంగోలు, సెప్టెంబరు 16

నియ్యం బొక్క వ్యాపారం జాతీయం విషయంలో వ్యాపార వర్గానికి లొంగిపోయే ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశం తీర్మానించింది

ఈ సమావేశం ఈ నెల 13 న శ్రీ వి. గురుస్వామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. యువజన నాయకులు శ్రీ మాలకొండయ్య మృతికి సమావేశం సంతాపం ప్రకటించింది.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి రాష్ట్రసమితి నిర్ణయాలను వివరించారు దొంగనిల్వల వెలికితీసే ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని వివరించారు.

అధికధరలకు వ్యతిరేకంగా దొంగనిల్వలు బైటకుతీసే ఉద్యమాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించజేయుటకు 65 గ్రామాలలో కేంద్రీకరించాలని పార్టీ శాఖలకు పిలుపిచ్చింది.

వెంటనే జిల్లాలో ఆయా ప్రాంతాలకు అవసరమైన ఎరువులు తెప్పించి ప్రభుత్వమే నేరుగా అందించాలని కోరింది.

ఈనెల 27 న దేశవ్యాపిత ఉద్యమంలో భాగంగా జిల్లాలో ప్రభుత్వ ఆఫీసులను మెమో చేసేందుకు కార్యక్రమం తీసుకున్నారు.

# నర్సరావుపేటలో ఎరువుల కొరత

## జిల్లా కలెక్టర్ చర్యలపై శ్రీ బ్రహ్మానందం ఖండన

నర్సరావుపేట, సెప్టెంబరు 16

గుంటూరుజిల్లా నర్సరావుపేట డివిజన్‌కు అవసరమైన రసాయనిక ఎరువులు యూరియా, నైట్రేట్ నిల్వలు నుండి 600 టన్నులను ఒంగోలు,వరంగల్‌జిల్లాలకు తరలించినాగాక్కడ సాగర్ ఆయకట్టుదార్లకు ఎరువులు దొరకకుండా చేసిన గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ జయధారరెడ్డి, వ్యవసాయశాఖ డివ్యూటీ డైరెక్టరు తర్యలను గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ పోపూరి బ్రహ్మానందం 13 వ తేదీన ఒక ప్రకటనలో ఖండించారు.

శ్రీ బ్రహ్మానందం తన ప్రకటనలో యింకా యిలా తెలియచేశారు :

"రైతులకు అవసరమైనఎరువులను సరఫరా చేస్తానని వేలాదిమంది రైతుల సమక్షంలో వాగ్దానంచేసిన జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం. కోటేశ్వరరావు తనాడు తన దగ్గర స్టాకు లేదని, ఇప్పుడు తాను చేయగలిగిందేమీలేదని తన నిస్సహాయతను వెలిబుచ్చడం ఆశ్చర్యకరంగా ఉన్నది.

"కమ్యూనిస్టు,రైతు, విద్యార్థి,యువజన కార్యకర్తలు దొంగ నిల్వలను వెలికి తీసి 7 వేల బస్తాల ఎరువులను అమ్మివేసిన తరువాత తమ వద్ద అవసరమైన నిల్వలు ఉన్నాయని, వ్యాపారస్తుల వద్ద సున్నపు నిల్వలను స్వాధీనం చేసుకొని కంట్రోలు రరలకు అమ్మిస్తానని జిల్లా వ్యవసాయ శాఖాధికారి వాగ్దానంచేశారు. కాని ఈ రోజున ఆయన తనదగ్గరతగినన్నిఎరువులనిల్వలేవని, అధికధరలకుదీనిచ్చేవంగడాలకు40కిలోలనుంచి 20 కిలోలకు తగ్గించి యిస్తున్నారు. మసూరీలు వగైరాల పంటలకు కూడ ఎరువులు యిస్తానన్న వాగ్దానాన్ని అమలుజరపడానికి ఆయన నిరాకరిస్తున్నారు.

"నర్సరావుపేట సమితి ప్రాంతంలో 80 వేల ఎకరాలకు పైగా వరి చేశారు. అందులో 35 వేల ఎకరాలలో మెట్ట పైర్లు పడనందున వరి చేశారు. ఈ 35 వేల ఎకరాల భూమి ఆయకట్టులో లేదనే సాకుతో ఎరువులు యివ్వడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. అరుకాలం కష్టించి భూములను బాగు చేసి నాట్లు వేసుకొన్న రైతులకు ఎరువులను నిరాకరించడం వలన రైతులు కోపాగ్నికి అధికారులు గురి కావలసివస్తుందని హెచ్చరిస్తున్నాను.

"తక్షణమే అన్ని భూములకు ఎరువులు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

# విద్యుచ్ఛక్తి ఇంజనీర్ల బైఠాయింపు సమ్మెకు కారణాలు

గత కొంత కాలముగ దేశములో కనీవిని యెరుగని విద్యుచ్ఛక్తి కొరత యేర్పడిన సంగతి అందరికి విదితమే. దేశపు ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర వహించి విద్యుచ్ఛక్తి విస్తరణను కావలసిన పథకముల తయారీలో సాంకేతిక నిపుణులయిన ఇంజనీర్లకు తగిన స్థానాన్ని యివ్వకపోవటమే దీని మూల కారణం. విద్యుత్‌బోర్డు నిర్వహణలో కీలక స్థానములకు సాంకేతిక పరిజ్ఞానం లేని, ఐ. ఎ. ఎస్. పెద్దలు అక్రమించుట దీనికి ముఖ్యకారణం.

దేశాభివృద్ధిని దృష్టియందుంచుకొని యీ అవకతవకలను సవరించి విద్యుచ్ఛక్తిబోర్డుల పూర్తి నిర్వహణ సమర్థులైన విద్యుత్ ఇంజనీర్లకు ప్రభుత్వము అప్పజెప్పవలసిన అవశ్యకతను వెల్లడించుటకే యీ నాడు దేశవ్యాప్తంగా విద్యుత్ ఇంజనీర్లు అలజడి చేయవలసివచ్చినది ఈ ఆందోళన ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్ల ఫెడరేషన్ ఆధ్వర్యమున చేయబడుచున్నది దేశవ్యాప్తమగుచున్న ఈ చైతన్యమును అణచివేయదలచి యీ సమస్యకు అధ్యక్షుడయిన ఇంజనీరు హర్బన్‌సింగ్‌ను అడ్డములేని నేరములమోపి రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్ష పదవినుంచి సంజాయి ప్రభుత్వం సస్పెండు చేసినది ఈ కక్షసాధింపు చర్యయే నేటి బైఠాయింపు సమ్మెకు ముఖ్య కారణం ఈ సమ్మె వలన ప్రజలకు యిబ్బంది కలుగకూడదని పరిశ్రమల ఉత్పత్తి దెబ్బతినరాదని, జనరేటను మరియు అపరేటనులకు ఎంపికచేసిన ఇంజనీర్లు తాము బైఠాయింపు సమ్మెలో పాల్గొంటూనే తమ తమ విధులను నిర్వహిస్తున్నారు

## మా న్యాయబద్ధమయిన కోర్కెలు

1. రాష్ట్ర విద్యుత్ మండలులు, ప్రాంతీయ మరియు కేంద్ర విద్యుత్ వ్యవస్థలు విద్యుత్ యింజనీర్ల అధిపత్యమున నిర్వహించుటకై కావ సిన చర్యలను ప్రభుత్వము సత్వరమే తీసుకోవాలి కేంద్ర మంత్రిమండలిలో విద్యుచ్ఛక్తి విషయాలను నిర్వహించుటకు విద్యుచ్ఛక్తి యింజనీర్లతో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి
2. విద్యుచ్ఛక్తి యింజనీర్లకు ఐ. ఎ. ఎస్. వారితో సమానమయిన ప్రతిపత్తి మరియు వేతనాలను యివ్వవలెను.
3. ఫెడరేషన్ అధ్యక్షులయిన హర్బన్‌సింగ్‌పై మోపబడిన కేసులను పక్షపాత రహితముగా దర్యాప్తు చేయుటకై కేంద్ర ప్రభుత్వముకు సంబంధించిన అధికారులను ఏర్పాటు చేయవలెను దర్యాప్తులో నేరారోపణ పరిఅయినది కాదని ఋజువయిన ఎడల దీనికి కారణయిన వారిపై తగిన చర్యలు తీసుకొనవలెను. మీ తీర్పు పైన చెప్పిన కారణాలు మేము కోరే న్యాయబద్ధమయిన కోరికలు మీదు ఆలోచించి మా యీ ఆందోళనకు సానుభూతిని యిస్తారని ఆశిస్తాము ఇట్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి ఇంజనీర్ల
అసోసియేషన్, హైద్రాబాద్, తేది 15-9-73

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు ఏ డిటర్ : సి. రామబ్రహ్మం, ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ — 520004 R. No. 1138/57